RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 20 ISSUE NO : 20 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | ఆదివారం, జూలై 6, 2025 Sunday, July ,6, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

## దేశవ్యాప్తంగా 14 కోట్ల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ

### రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే నా లక్ష్యం.. రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రామచందర్‌రావు..



**హైదరాబాద్, జులై 5,తెలంగాణ దిశ:** 'పార్టీకోసం నేను చేసిన కృషికి దక్కినగౌరవం ఇది. నాకు ఇచ్చింది పదవి కాదు.. కార్యకర్తకు దక్కినగౌరవం. లక్షలాది మంది కార్యకర్తలకు దక్కిన గౌరవం ఇది' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా రామ చందర్ రావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనమీడియాతో మాట్లాడుతూనలబై ఐదులక్షల మంది కార్యకర్తలు ఉన్నపార్టీ బీజేపీ అనితెలిపారు. ఎంతో మంది కార్యకర్తల త్యాగం ఉందన్నారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల సభ్యత్వం ఉన్నపార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు.

# పిల్లలు,మహిళల రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

### న్యాయమంటే కేవలం శిక్షలు విధించడమే కాదు బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై హైదరాబాద్‌లో సదస్సు నేరస్థులను కఠినంగా శిక్షిస్తామని, ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరిక..



**హైదరాబాద్, జులై 5,తెలంగాణ దిశ:** వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్‌సీఆర్‌హెచ్ఆర్‌డీలో బాలల లైంగిక వేధింపులు, రక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీస్, ఇతర నిర్వాహకులను సీఎం అభినందించారు. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. పిల్లలు, మహిళల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ 'భరోసా' ప్రాజెక్టును తీసుకొచ్చిందని.. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయని తెలిపారు. హైదరా బాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రం గా తెలంగాణ నిలిచిందని అన్నారు. కేసులను వేగవం తంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడమే ఈ కేంద్రాల లక్ష్య మని చెప్పుకొచ్చారు. ఫోక్సో చట్టం, జువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయని... అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నా యని అన్నారు. ఆచట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలని ముఖ్య మంత్రి సూచించారు. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాఘ తాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.



## హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

**హైదరాబాద్, జులై 5,తెలంగాణ దిశ:** నగరంలో శనివారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. నాంపల్లి, అబిడ్స్,కోఠి, బషీర్బాగ్, ,గోశామ హల్ ,మల్లపల్లి,తదితర ప్రాంతాల్లో గాలులతో కూడిన వర్షం కురిసింది. అలాగే.. ఉప్పల్ రామంతపూర్ చిలకనగర్ బోడుప్పల్ ఫిర్జాదిగూడ ప్రాంతాల్లో భారీ వాన పడింది. ఇదిలా ఉంటే.. ఆది, సోమవా రాల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హై దరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆసిఫాబా ద్, మంచిర్యాల, జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, భూపాలపల్లి, ములు గు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# సున్నం చెరువులో ఇళ్ల కూల్చివేతలపై.. హైకోర్టు తీవ్ర అసంతృప్తి



**హైదరాబాద్,జులై,05,తెలంగాణ దిశ:** హైదరాబాద్‌లోని సున్నం చెరువులో ఇళ్ల కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టుమరోసారి హైడ్రాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకుండా అక్రమ నిర్మాణాల పేరుతో ఇళ్ల కూల్చివేతను ధర్మాసనం తీవ్రంగా ఖండించింది. నిర్మాణాలు అక్రమమైనా, నిబంధనల ప్రకారం తొలగించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది. నీళ్లు వస్తున్నాయని కూల్చివేస్తూ పోతే.. హైదరాబాద్‌లోనిచాలాని ర్మాణాలు పూర్తిగా నేలమట్టమవుతాయని పేర్కొంది. ఏకపక్షంగా నిర్ణయించకూడదని కూడా సూచించింది. సున్నం చెరువు సమీపంలోని ఇళ్ల కూల్చివేత బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. అక్రమ నిర్మాణాల తొలగింపు పేరుతో హైడ్రా తమ ఇళ్లను కూల్చివేసిందని, ఎటువంటి నోటీసు ఇవ్వకుండా, అధికారిక సర్వే లేకుండానే కూల్చివేసిందని వారు ఆరోపించారు. ఇళ్లు అకస్మాత్తుగా కూల్చివేయడంతో తాము నిరాశ్రయులయ్యామని వాపోయారు. పత్రాలను పరిశీలించిన హైకోర్టు,అవన్నీ చెల్లుబాటు అయ్యేవని వ్యాఖ్యానించింది. ఇంటిని కూల్చివేయడానికి ఒకస్పష్టమైన ప్రక్రియ ఉంటుందని కోర్టు గుర్తు చేసింది. అధికారులు ఆ ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని ధర్మాసనంస్పష్టం చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఇకపై కూల్చివేతలు చేపట్టవద్దనికోర్టు హైడ్రాను ఆదేశించింది. అదనంగా, సున్నం చెరువు చుట్టుపక్కల ప్రాంతాలలో చెరువు పున రుద్ధరణ పనులకు అనుమతి కోసం అధికారికం గా దరఖాస్తు చేసుకోవాలని కోర్టు హైడ్రాను ఆదేశించింది.

# ట్రంప్ ముందు మోదీ.. తలొంచుతారు..: రాహుల్





**న్యూఢిల్లీ,జులై,05:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ టారిఫ్‌లతో ప్రపంచ దేశాలకు చుక్కలు చూపిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య ఓ ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం.. 90రోజుల పాటు ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త టారిఫ్ విధానం వర్తించదు. అయితే, 90 రోజుల గడువు ముగుస్తోంది. జులై 9వ తేదీతో భారత్, అమెరికా టారిఫ్ ఒప్పందం రద్దు కానుంది. ఇదే గనుక జరిగితే మళ్లీ ట్రంప్ తెచ్చిన టారిఫ్ విధానాలు భారత్‌కు కూడావర్తించనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియుష్ గోయల్.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలపై.. టారిఫ్ గడువు ముగింపుపై స్పందించారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం. రెండు దేశాలకు మేలు జరుగుతుందంటేనే వాణిజ్య ఒప్పందంపై సంతకం చేస్తాం. డెడ్‌లైన్స్ పెట్టారని, సమయం ముగుస్తోందని ఇండియా వాణిజ్య ఒప్పందాలు చేసుకోదు' అని అన్నారు. పియుష్ గోయల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ, పియుష్ గోయల్‌పై మండిపడ్డారు. ఈమేరకు శనివారం తన ఎక్స్ ఖాతాలో ఓపోస్టు పెట్టారు. ఆపోస్టులో.. 'పియుష్ గోయల్ ప్రగల్భాలు పలుకుతున్నారు. ట్రంప్ టారిఫ్ డెడ్‌లైన్‌కు మోదీ తలొగ్గుతారు. నామాటలు గుర్తు పెట్టుకోండి. ఇదే జరుగుతుంది' అని అన్నారు.

# కేటీఆర్, హరీష్ రావు సెకండ్ బెంచ్ లీడర్స్: జగ్గారెడ్డి



**హైదరాబాద్,జులై,05,తెలంగాణ దిశ:** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర విమర్శలు, చురకలతో మార్మోగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో చర్చ జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుపై స్పందిస్తూ, బీఆర్ఎస్ నేతలు చర్చకు భయపడుతున్నారని, అసెంబ్లీని తప్పించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు."తెలంగాణలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని అసెంబ్లీ పెడతావా? చర్చించేది ఉంది అంటూ కోరుతుంటే, ఇక్కడ మాత్రం సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ పెడతా, ప్రతిపక్ష నాయకుడురావాలి అంటున్నాడు," అనిజగ్గారెడ్డి పేర్కొన్నారు.అసెంబ్లీ చర్చను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్‌కు,బోట్స్ క్లబ్‌కు రావాలని కేటీఆర్ పిలవడాన్ని ఆయన తీవ్రంగా ఎద్దేవా చేశారు. "ఇంకా రెండు రోజులు గడిస్తే కల్లుదుకాణం దగ్గరరా అంటాడేమో కేటీఆర్," అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి స్థానంలో సెకండ్ బెంచ్ నాయకులు మాట్లాడుతుండటాన్ని కూడా జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. "కేటీఆర్,హరీష్‌రావు లాంటి నేతలు మొదటి బెంచ్‌కు చెందకుండా సెకండ్ బెంచ్ లోఉంటూ మాట్లాడుతున్నారు. అసలు అసెంబ్లీలో చర్చకు రావాలంటే వీళ్లెందుకు మధ్యలో వస్తున్నారు?" అని ఆయనప్రశ్నించారు.

# మంత్రి సీతక్కపై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖ..!



**హైదరాబాద్,జులై,05,తెలంగాణ దిశ:** మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ ఇటీవల మావోయిస్టులు లేఖ రాశారంటూ ప్రచారం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ లేఖ విషయంలో తాజాగా మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన చేసింది. మంత్రి సీతక్కపై ప్రకటన మేం చేయలేదని స్పష్టం చేసింది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో 26.06.20 25న మంత్రి సీతక్కపై వచ్చిన పత్రిక ప్రకటనకు మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మావో యిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ స్పష్టం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం మావోయిస్టు పార్టీపై కొనసాగిస్తున్న పాశవి క ఆపరేషన్ కగార్‌ను తెలంగాణరాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంవ్యతిరేకిస్తున్నదని ఎన్‌కౌంటర్‌లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నదనిలేఖలో పేర్కొన్నారు. అణచివేతల ద్వారా మావోయిస్టు పార్టీనినిర్మూలించడం సరైనది కాదని కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలందరికీ తెలిసిందేనని లేఖలో పేర్కొన్నారు.

# అమర్‌నాథ్ యాత్రలో స్వల్ప అపశృతి

### చందర్‌కోట్ సమీపంలో ప్రమాదం గాయపడ్డా పలువులు యాత్రికులు సహాయక చర్యలు ముమ్మరం



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో జూలై మూడు నుంచి ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్రలో తాజాగా స్వల్ప అపశృతి చోటుచేసుకుంది. రాంబన్‌లోని చందర్‌కోట్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో పలువులు యాత్రికులు గాయపడ్డారు. ఇక్కడి నుంచి పహల్గామ్‌నకు వెళ్లే రహదారిలో ఐదు బస్సులు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో 36 మంది భక్తులు గాయపడ్డారని అధికారులు తెలిపారు. యాత్రా కాన్వాయ్‌లో ఈ బస్సులు బ్రేక్ ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి ఒకదానికొకటి ఢీకొన్నాయని అధికారులు వివరించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఆరోగ్య శాఖ రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన యాత్రికులను రాంబన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఏడాది జూలై 3న ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర ఆగస్టు 9 వరకు అంటే రక్షా బంధన్ వరకూ కొనసాగనుంది. సముద్ర మట్టానికి 3,888 మీటర్ల ఎత్తులో ఉన్న పవిత్ర గుహకు యాత్రికులు రెండు మార్గాల ద్వారా చేరుకుంటారు. వాటిలో ఒకటి పహల్గామ్ మార్గం. రెండవది బాల్తాల్ మార్గం. 6,979 మంది యాత్రికుల బృందం శనివారం జమ్ము నుండి కాశ్మీర్‌కు గట్టి భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్రకు బయలుదేరింది. జూలై 3న ప్రారంభమైన ఈయాత్ర 38 రోజులపాటు జరగనుంది. గడచిన రెండు రోజుల్లో 26,800 మందికి పైగా భక్తులు అమర్‌నాథ్‌ను దర్శించుకున్నారు. క్కడి నుంచి పహల్గామ్‌నకు వెళ్లే రహదారిలో ఐదు బస్సులు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో 36 మంది భక్తులు గాయపడ్డారని అధికారులు తెలిపారు. యాత్రా కాన్వాయ్‌లో ఈ బస్సులు బ్రేక్ ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి ఒకదానికొకటి ఢీకొన్నాయని అధికారులు వివరించారు. సమాచారంఅధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొత్త బ్యాచ్ భగవతి నగర్ యాత్ర నివాస్ నుండి 312 వాహనాలతో కూడిన రెండు ఎస్కార్ట్ కాన్వాయ్‌లలో బయలుదేరింది. ఈ యాత్రికులలో 2,753 మంది బాల్టాల్ బేస్ క్యాంప్‌కు వెళుతుండగా, 4,226 మంది నున్వాన్ (పహల్గామ్) బేస్ క్యాంప్‌కు బయలుదేరారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం



**శేరిలింగంపల్లి, జూన్ 05 (తెలంగాణ దిశ) :** తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) 12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బ మల్లేశం గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సీనియర్ నాయకులు గజ్జల యోగ నంద్, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, మాజీ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆవిర్భవించిందన్నారు. ప్రస్తుతం బ్లడ్ బ్యాంకుల్లో రక్తం తగ్గిపోతుం డడంతో తలసేమియా, ఇతరత్రా వ్యాధిగ్రస్తులకు రక్తం ఉపయోగపడుతుందని, రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. అన్ని దానాల కన్న రక్త దానం గొప్పదని, రక్తదానం చేద్దాం ఇతరుల ప్రాణాలు కాపాడుదాం అని చైర్మన్ గాంధీ పిలుపు నిచ్చారు. ప్రమాదం జరిగినప్పుడు, ప్రసవ సమయంలో, అనారోగ్యం పాలైనప్పుడు రక్తం అవసరం చాలా ఉంటుందన్నారు. రక్తదానం చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్న వారు ఎన్ని సార్లు రక్తదానం చేసినా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఎవరు కూడా భయపడకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. యువతలో స్ఫూర్తిని నింపేలా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ప్రశంస పత్రాలను, పురస్కారాలను అందజేసారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసిన రక్తదాతలు ప్రాణ దాతలతో సమానమని చైర్మన్ గాంధీ అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది. తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవీఎఫ్ నిరంతరాయంగా రక్తదాన శిబిరాలను డాక్టర్ బాలు ఆధ్వర్యంలో



నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా, పబ్బ మల్లేష్ గుప్త, గంప సత్యనారాయణ గుప్త, దారం లక్ష్మయ్య గుప్త, చిన్నం సత్యనారాయణ, కట్ట రవి గుప్తా, కంచర్ల వెంకటేష్ గుప్త, ఉ ట్కూరి శ్రీనివాస్ గుప్త, గౌరీ శంకర్ గుప్త, ముత్యాల శ్రీనివాస్ గుప్త, పబ్బ శ్రీనివాస్ గుప్త సంపత్ గుప్త ,మురళి గుప్త, జయకృష్ణ గుప్త, ఐత భాస్కర్, గుప్త, కోటేశ్వర రావు గుప్త, పచ్చిపులుసు శ్రీనివాస్ గుప్త, పృధ్వీ గుప్త, మల్లికార్జున్ గుప్త,కేవి గుప్త, నటరాజు గుప్త, సాయి బాబా గుప్త, మారం వెంకట్ గుప్త, ప్రభాకర్ గుప్త, జయకిశోర్ గుప్త, శ్రీధర్ గుప్త, రాచూరి కృష్ణ , వినీత్ గుప్త, గాయత్రి, లలిత, హెల్త్ క్యాంప్ కు సహకరించిన డాక్టర్స్ బాండారి హాస్పిటల్స్ డాక్టర్ శుశ్రుత్, డాక్టర్ పీయస్ రాహుల్, డాక్టర్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎన్.రామచంద్ర రావు పార్టీ పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా శనివారం చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అమరవీరుల స్థూపం దగ్గర అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాంపల్లిలోని బిజెపి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో బిజెపి నాయకులు, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, నాయకులు మురళీకృష్ణ, శంకర్, మంజునాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

(కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)



# డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలి

**- అధికారులను ఆదేశించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, జూలై 05, (తెలంగాణ దిశ) :** డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులను ఆదేశించారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలలో మౌలిక వసతుల కల్పనపై హౌసింగ్ కార్పొరేషన్, మున్సిపల్ శాఖతోపాటు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీరా నీటి సౌకర్యం, సివరెజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్, లిఫ్ట్ ల నిర్వహణతో పాటు ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. కరెంట్ మీటర్లను జిహెచ్ఎంసి పేరు మీద కాకుండా లబ్ధిదారుల పేరుకు మార్చి బిల్లును ఇవ్వాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వాహణలో భాగంగా చెత్త సేకరణను చేపట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. ఎమర్జెన్సీ సమయంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఆరోగ్య కేంద్రంతో పాటు మహిళ, శిశు, గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే అంగన్ వాడి సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు మహమ్మద్ సాబేర్ అలీ, వెంకటేష్ నాయక్, హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ రవీందర్, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు బాలాజీ నాయక్, జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్, సునీల్ రెడ్డి, గోపాల్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఏఎస్ రావునగర్ లో సైబర్ క్రైమ్ అవగాహన**






**ఏఎస్ రావునగర్, జూలై 05, (తెలంగాణ దిశ) :** సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. శనివారం కుషాయిగూడ పీఎస్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావునగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ ప్రాంగణంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు కుషాయిగూడ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్లు నరేష్ కుమార్, సత్యనారాయణ, కుషాయిగూడ సబ్–ఇన్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అనుభవంలో ఇన్వెస్టిగేషన్ చేసిన కొన్ని సైబర్ మోసాల గురించి వివరించారు. రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని కొత్తగా విజృంభిస్తున్న సైబర్ మోసాల పట్ల అవగాహన ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ లో అధికంగా వృద్ధులే బాధితులని, ఈ ప్రాంతంలో ఎక్కువగా వృద్ధులు, పదవీ విరమణ పొందిన వారు ఉండడం వల్ల సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. క్రమ క్రమంగా రూపు మారుతున్న సైబర్ మోసాలను వారికి ఉదాహరణలతో సహా వివరించారు. వృద్ధాప్యంలో సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు, సూచనలు వివరించి అప్రమత్తంగా ఉండాలని కోరారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ రావు నగర్ లోని నివాసం ఉంటున్న వృద్ధులకు అన్ని విషయాలలో తోడుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పలువురి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సులో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎల్బీనగర్ సిబ్బంది, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లోని సైబర్ వారియర్స్ రాజు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసి సహజ మరణంగా చిత్రీకరించిన భార్య అరెస్ట్

**కుత్బుల్లాపూర్, జూలై 05, (తెలంగాణ దిశ) :** భర్తను హత్య చేసి సహజ మరణంగా చిత్రీకరించిన ఓ గృహిణి కటకటాపాలైంది. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన పూర్తి వివరాలు పోలీసులు వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా రామకృష్ణయ్య పల్లి గ్రామానికి చెందిన అంజిలప్ప 2014 సంవత్సరంలో రాధా అనే మహిళను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. జీవనోపాధి నిమిత్తం వీరి కుటుంబం ముంబై, హైదరాబాదులో కూలి పనులు చేస్తు జీవనం గడిపేవారు. మొదట ముంబైలో ఉండి అనంతరం హైదరాబాద్ సమీపంలోని బాచుపల్లికి వచ్చి స్థానిక ప్రతీక్ నిర్మాణ సంస్థ వారు నిర్మిస్తున్న నిర్మాణంలో కూలీలుగా పనిచేసేవారు. అయితే అంజిలప్ప నిత్యం మద్యం సేవించి అనుమానంతో భార్యను తరచూ వేధిస్తూ ఉండేవాడు. ఆ వేధింపులు కాళ్ళలేని రాధా గత నెల 22న రాత్రివేళ అంజిలప్ప మద్యం మత్తులో పడుకుని ఉండగా గొంతు నిలిమి హత్య చేసింది. 23వ తేదీ ఉదయం తన భర్త అతిగా తాగి సహజంగానే మరణించాడని సమీపస్తులను నమ్మించింది. అనంతరం అంత్యక్రియల నిమిత్తం అంజిలప స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించింది. అంజిలప్ప స్వగ్రామంలో మరణించిన అంజిలప్ప గొంతుపై చారలు ఉండడంతో అతని సోదరుడు అనుమానంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అక్కడి పోలీసులు జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసుకున్న



అనంతరం మృతదేహానికి శవ పరీక్ష నిర్వహించి అంజిలప్పది సహజ మరణం కాదని గుర్తించారు.

దీంతో సంఘటన జరిగింది బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కాబట్టి బాచుపల్లి పోలీసులకు కేసును బదిలీ చేశారు. బాచుపల్లి పోలీసులు రాధను అదుపులో తీసుకొని విచారించడంతో ఆమె తాను చేసిన హత్య నేరాన్ని అంగీకరించింది. నిందితురాలని ఈ మేరకు అరెస్టు చేసి కోర్టుకు తరలించగా అక్కడ న్యాయమూర్తి భర్తను హత్య చేసినందుకు కాను ఆమెని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్ని కష్టాలెదురైనా ధర్మాన్ని వీడొద్దని లోకానికి చాటిన జగన్నాథుడు

**శేరిలింగంపల్లి, జూన్ 05, (తెలంగాణ దిశ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శ్రీ జగన్నాథ్ రథయాత్ర కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్, హరేకృష్ణ, హరేరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత ద్వారా ప్రజలకు సన్మార్గాన్ని చూపిన గురువు జగన్నాథుడని అన్నారు. కృష్ణ చైతన్య తత్వాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశ వ్యాప్తంగా ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోందని అన్నారు. ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులతో



ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పురాతన మర్రి, తాటి చెట్లను నరికిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం

**కుషాయిగూడ, జూలై 5, (తెలంగాణ దిశ) :** జీవరాశులకు ఆవాసంగా ఉన్న వంద ఏళ్ళ నాటి పురాతనమైన మర్రి మహా వృక్షం చెట్టును నరికేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లా అటవీ అధికారి రేణుక స్పష్టం చేశారు. కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివ సాయినగర్ లో నరికివేతకు గురైన మహావృక్షాన్ని శనివారం జిల్లా అటవీ డిప్యూటీ రేంజర్ ఇంద్రసేనారెడ్డితో కలసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహా మర్రి వృక్షం నరికివేతతో పక్షులు చనిపోయిన విషయాన్ని గుర్తించామన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి సంతకాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, శివ సాయి నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కొండగళ్ల అశోక్ బింగి బిక్షపతి గౌడ్, కందుల



సత్యనారాయణ, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సరికొండ రమేష్, సత్యనారాయణ, గోపాలకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారుల పర్యావరణ పరిరక్షణ ప్రదర్శన

**- మొక్కలు పంపిణీ చేసిన ఐరిష్ ఫ్లోరెట్స్ స్కూల్ చిన్నారులు**

**కుషాయిగూడ, జూలై 05, (తెలంగాణ దిశ) :** మొక్కలు నాటండి..., పర్యావరణాన్ని పరి రక్షించండి అంటూ చిన్నారుల చేసిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈసీఐఎల్ టెర్మినల్ లో శనివారం నాగారంలోని ఐరిష్ ఫ్లోరెట్స్ స్కూల్ చిన్నారులు చేతిలో మొక్కలు పట్టుకుని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని నినాదాలు చేశారు. వన మహోత్సవం సందర్భంగా మొక్కలు పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు "మొక్కలు నాటాలి. పర్యావరణాన్ని పరి రక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుషాయిగూడ డిఎం మహేష్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చిన్నారులు చేస్తున్న కృషి అమోఘమని



అన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించగలమన్నారు. ఇందుకోసం విద్యార్థుల్లో చైతన్యం తీసుకు వస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఐరిష్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎలీన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు.

# కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తి గత రక్షణ కిట్ల పంపిణీ

**కాప్రా, జూలై 05, (తెలంగాణ దిశ) :** కాప్రా డివిజన్ లో పనిచేస్తున్న జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి శనివారం సైనిక్ పురి షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంగణంలో వ్యక్తిగత రక్షణ కిట్లను పంపిణీ చేశారు. కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణితో కలిసి కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ కిట్లను పంపిణీ చేశారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం వ్యక్తిగత కిట్లు పంపిణీ చేస్తుందని వారన్నారు. సర్కిల్ శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్ పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ట్రంప్..తిరోగమనం..

ఏది ఏమైనప్పటికీ తమ దేశం నుంచి అధిక సుంకాలను వసూలు చేస్తున్న ప్రపంచ దేశాల నుంచి అదే స్థాయిలో టారిఫ్‌లను వసూలు చేస్తామని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు మడమ తిప్పుతున్నారు. ట్రంప్ టారిఫ్‌లు కేవలం ఆర్థిక సమస్యలతోనే కాకుండా, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, యూరోపియన్ యూనియన్ వంటి సన్నిహిత మిత్ర దేశాలు కూడా ఈ సుంకాల బారిన పడ్డాయి. ఈ దేశాలు ట్రంప్ చర్యలకు ప్రతీకార చర్యలుగా అమెరికన్ ఉత్పత్తులపై సుంకాలు విధించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితి వాణిజ్య యుద్ధాలకు దారితీసి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనపరిచే ప్రమాదం ఉందని అంటున్నారుతొలుత ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రావాల్సిన ప్రతీకార సుంకాల ఆదేశాలను 90 రోజులపాటు నిలిపివేశారు. ఆ వెంటనే టారిఫ్‌ల నుంచి 20 సెక్టార్ల ఉత్పత్తులకు మినహాయింపు కల్పించారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయాలను గమనిస్తే విషయం ఇట్టే అర్థమవుతున్నదివాస్తవానికి ఇతర దేశాల నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న వస్తువులపై భారీ టారిఫ్‌లను విధించడం వల్ల తమ దేశంలో స్వదేశీ వస్తువుల కొనుగోళ్లు పుంజుకుంటాయని ట్రంప్ భావించారు. అలాగే, అమెరికాలో ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమలు పుట్టుకొచ్చి, తమ పౌరులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనేది ట్రంప్ ఆలోచన. అందుకే ముందూవెనకా ఆలోచించకుండా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించేశారు. ఈ క్రమంలోనే చైనాపైనా టారిఫ్‌లు వేశారు.ట్రంప్ దెబ్బకు ఇతర దేశాలన్నీ కాళ్లబేరానికి వస్తే, చైనా మాత్రం అమెరికా అధ్యక్షుడికి దీటుగా బదులిస్తూ రావడం, దీంతో ఆ దేశంపై అమెరికా మరింత పెద్ద మొత్తంలో సుంకాలు ప్రకటిస్తూ రావడం చకచకా జరిగిపోయాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'అమెరికా ఫస్ట్ విధానంతో అనేక దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నారు. ఈ చర్యలు అమెరికన్ ఉద్యోగాలను, స్థానిక పరిశ్రమలను కాపాడతాయని ట్రంప్ వాదిస్తున్నప్పటికీ, ఇవి గ్లోబలైజేషన్ యుగానికి ముగింపు పలుకుతున్నాయని పలు దేశాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ టారిఫ్‌లు అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ, దేశాలను స్థానిక ఉత్పత్తులపై ఆధారపడేలా మార్చుతున్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత ప్రారంభమైన గ్లోబలైజేషన్ యుగం ఇప్పుడు ముగిసినట్లేనని బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ అభిప్రాయపడ్డారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లు అనేక దేశాలను తమ దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, అమెరికా కూడా తన స్థానిక వనరులపై ఆధారపడే అవసరం ఏర్పడుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, భారత్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలు ఈ టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు తమ ఆర్థిక విధానాలను సవరించుకుంటున్నాయి.ట్రంప్ తన టారిఫ్ విధానాన్ని సమర్థిస్తూ, అమెరికన్ పౌరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కాపాడటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. విదేశీ దిగుమతులపై అధిక సుంకాలు విధించడం ద్వారా స్థానిక తయారీ రంగాన్ని ప్రోత్సహించాలని, విదేశీ ఉత్పత్తుల ఆధిపత్యాన్ని తగ్గించాలని ఆయన భావిస్తున్నారు. అయితే, ఈ చర్యలు అమెరికన్ వినియోగదారులకు వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తాయని, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తాయని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, చైనా నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ విడిభాగాలపై విధించిన సుంకాలు అమెరికన్ కంపెనీల ఉత్పత్తి ఖర్చులను పెంచుతున్నాయి.రెండు దేశాల మధ్య జరిగిన సుంకాల యుద్ధం పర్యవసానంగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా మార్కెట్లపైనా ఈ ప్రభావం కనిపించింది.అంతర్జాతీయంగా నెలకొన్న ఈ గందరగోళ పరిస్థితుల వల్ల మదుపరుల కోట్లాది సంపద ఆవిరైపోయింది. అమెరికాలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు ఆర్థికమాంద్యం ఛాయలు కనిపించాయి. ట్రంప్ వైఖరిపై ఆయన మద్దతుదారులే బహిరంగంగా పెదవి విరిచారు. దీనికి యావత్ ప్రపంచం సాక్ష్యంగా నిలిచింది. ఇంతా జరిగిన తర్వాత ట్రంప్‌కు తత్వం బోధపడినట్టు అర్థమవుతున్నది.ప్రపంచ దేశాలు ముఖ్యంగా చైనాతో పంతానికిపోతే అమెరికాకే నష్టమన్న విషయాన్ని ట్రంప్ గ్రహించినట్టు తెలుస్తున్నది. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ల విషయంలో అమెరికాకు చైనా అతిపెద్ద సరఫరదారుగా ఉంది. గత ఏడాది లెక్కల ప్రకారం చైనా 88 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను, కంప్యూటర్లను అమెరికాకు ఎగుమతి చేసింది. అమెరికన్లు ఉపయోగించే ప్రతి 10 స్మార్ట్‌ఫోన్లలో నాలుగు, అలాగే ప్రతి మూడు కంప్యూటర్లలో ఒకటి చైనాలో ఉత్పత్తి అయిందే.చైనాలోనే సుమారు 80 శాతం ఐఫోన్లు ఉత్పత్తవుతున్నాయి. వీటిలో 58 శాతం అమెరికాకే ఎగుమతవుతున్నాయి. దాదాపు 8 బిలియన్ డాలర్ల విలువైన ప్లాస్టిక్ కుర్చీలను చైనా నుంచే అమెరికా దిగుమతి చేసుకుంది. అలాగే, పిల్లల ఆటవస్తువులను కూడా అగ్రరాజ్యానికి పెద్దమొత్తంలో చైనా ఎగుమతి చేస్తున్నది. ఇటువంటి తరుణంలో ఆ దేశంపై పెద్ద మొత్తంలో టారిఫ్‌లు అమలు చేస్తే అంతిమంగా అమెరికన్ల జేబులకే చిల్లు పడుతుంది. ఇప్పటికిప్పుడు అమెరికాలో ఈ వస్తువుల ఉత్పత్తి సాధ్యపడదు. అందుకే ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గినట్టు అర్థమవుతున్నది. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, చిప్‌లు, సోలార్‌సెల్, మెమోరీకార్డులు వంటి ఉత్పత్తులను టారిఫ్‌ల నుంచి అమెరికా మినహాయించింది. ఈ నిర్ణయంతో ఫెంటానిల్‌పై 20 శాతం సుంకం మినహా వేరే ఏ ఇతర సుంకాలు చైనాపై భారం మోపలేకపోయాయి. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కొత్త ఒడిదొడుకులను సృష్టిస్తున్నాయి. గ్లోబలైజేషన్ యుగం ముగిసి, దేశాలు స్థానిక ఉత్పత్తులపై దృష్టి సారిస్తున్న ఈ సమయంలో, ట్రంప్ విధానాలు అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను శాశ్వతంగా మార్చివేసే అవకాశం ఉంది. సోషల్ మీడియాలో హాస్యం, విమర్శల మధ్య, ఈ టారిఫ్‌లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తును ఎలా రూపొందిస్తాయనేది ఆసక్తికరంగా మారింది.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ - పరమేశ్వర్ రెడ్డి

**- వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు బాపూజీ**

**- హబ్సిగూడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ**





**హబ్సిగూడ, జూలై 05, (తెలంగాణ దిశ) :** దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. హబ్సిగూడ చౌరస్తాలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రా మంతో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటి యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. అంతటి మహనీయుని విగ్రహం ఆవిష్కరణలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. అనంతరం జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు చింతల బాబు, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఎస్ సి సెల్ నాయకులు మోహన్, డివిజన్ ప్రధానకార్యదర్శి ధర్మేంద్ర నాయక్, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న, ధర్మారాజు, రాజు, సాయి కిరణ్, విశాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనతో అభివృద్ధి

**- ఎమ్మెల్యే వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, జూలై 05, (తెలంగాణ దిశ) :** జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ –బి, సీ బస్తీలలో సుమారు రూ. 47 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపుగా అభివృద్ధి చేయడమే మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, శశి, బాబు గౌడ్, సయ్యద్ సాజిద్, ఇందిరా గౌడ్, త్రివేణి, నాని, పాపులు గౌడ్, మజ్జి శ్రీను, జయ కృష్ణ, మనోజ్, ముంతాజ్, గిరి, బండ మహేందర్, బ్రహ్మానంద చారి, హనుమంతు, సత్యనారాయణ, గణేష్, వెంకటేష్, మహమూద్, అంజయ్య నగర్ – బి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్, ఉపాధ్యక్షులు సోమేష్, ప్రధాన కార్యదర్శి కిరణ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుచ్చిబాబు, లక్ష్మారెడ్డి, వీరేశం, సంజీవరెడ్డి, సత్యనారాయణ, కృష్ణ, జంగారెడ్డి, నందకుమార్, దుర్గాప్రసాద్, రాజు, జయశ్రీ, భూలక్ష్మి, బాలలక్ష్మి, రాధా, అమరావతి, అంజయ్య నగర్ –సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గురువయ్య, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, ఉపాధ్యక్షులు పాండు, కోశాధికారి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**హబ్సిగూడ, జూలై 05, (తెలంగాణ దిశ) :** దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం హబ్సిగూడ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉప ప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూరిదాయకమ ని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మాజీ కౌన్సిలర్లు యాదగిరి, కైలాష్ పతి గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ చారి, సోమి రెడ్డి, మనోహర్ నవీన్ దినేష్, నరేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన







**దమ్మాయిగూడ, జూలై 03, (తెలంగాణ దిశ) :** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు పరిధిలోని నరసయ్య కాలనీలో ప్రజలకు డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వన మహోత్సవంలో భాగంగా వార్డులో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి మున్సిపల్ సిబ్బందితో కలిసి 130 మొక్కలు నాటారు. ఇంటింటికీ తడి, పొడి వ్యర్థాల వేరు చేయడంపై అవగాహన కల్పించారు. వీధి పెంపుడు కుక్కలపై ఎబిసి ప్రచారం నిర్వహించారు. రోజువారి కార్యక్రమాలతో పాటుగా వాణిజ్య లైసెన్స్ లు, భువన్ సర్వే, పబ్లిక్ టాయిలెట్ సందర్శన, భూగర్భ మురికి కాలువలో చెత్త తొలగింపు, రోడ్డుకు ఇరుపక్కలో ఉన్న చెత్త, పొదలను తొలగించారు. మెయిన్ రోడ్డు లో గుంతలు ఎక్కువగా ఉన్న చోట సీసీ మొరంతో గుంతలు పూడ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన, భువన్ సర్వే యాప్ లో ఆస్తులు నమోదు పరిశీలన వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ ఎస్. బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేష్, సానిటరీ ఇన్స్ పెక్టర్ కె. ప్రభు, వార్డు ఆఫీసర్స్, స్నేహ సంఘల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రహాంతర జీవులకు బలమైన ఆధారాలు లభ్యం

వాషింగ్టన్ : జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. మన సౌర వ్యవస్థకు వెలుపల ఉన్న జీవం ఉనికికి సంబంధించిన బలమైన సంకేతాలను పంపింది. భూమిపై జీవ ప్రక్రియల ద్వారా మాత్రమే ఉత్పత్తి అయ్యే వాయువుల రసాయన గుర్తులను గ్రహాంతర గ్రహం యొక్క వాతావరణంలో గుర్తించామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. కె2–18బి అనే గ్రహంపై డైమిథైల్ సల్ఫైడ్ లేదా డిఎంఎస్, డైమిథైల్ డైసల్ఫైడ్ లేదా డిఎండిఎస్ రెండు వాయువులను జేమ్స్ వెబ్ గుర్తించింది. ఇవి భూమిపై సముద్రంలో ఉండే ఫైటోప్లాంక్టన్ – ఆల్గే వంటి సూక్ష్మజీవుల ద్వారా ఈ వాయు వులు ఉత్పత్తి అవుతాయి. దీంతో ఆ గ్రహం సూక్ష్మజీవుల జీవితం తో నిండి ఉండవచ్చని ఇది సూచిస్తుందని పరిశోధకులు తెలిపారు. వారు వాస్తవ జీవుల ఆవిష్కరణను ప్రకటించడం లేదని, జీవ ప్రక్రియ యొక్క సూచిక అయిన బయోసిగ్నేచర్‌ను ప్రకటించడం లేదని, మరిన్ని పరిశీలనలు అవసరమని వారు నొక్కి చెప్పారు. కె2–18బి అనే గ్రహం భూమి కంటే 8.6 రెట్లు భారీగా ఉంటుంది. మన భూమి కంటే 2.6 రెట్లు పెద్ద వ్యాసం కలిగి ఉంటుంది. ఇది "నివాసయోగ్యమైన జోన్"లో కక్ష్యలో తిరుగుతుంది. జీవానికి కీలకమైన పదార్థమైన ద్రవ నీరు గ్రహ ఉపరితలంపై ఉండే అవకాశం ఉంది. మన సూర్యుడి కంటే చిన్నది, తక్కువ ప్రకాశించే ఎర్ర మరగుజ్జు నక్షత్రం చుట్టూ తిరుగుతుందని తెలిపా రు. ఇది భూమి నుండి 124 కాంతి సంవత్సరాల దూరంలో లియో రాశిలో ఉందని పేర్కొన్నారు. కాంతి సంవత్సరం అంటే కాంతి ఒక సంవత్సరంలో ప్రయాణించే దూరం. ఈ నక్షత్రం చుట్టూ కక్ష్యలో తిరుగుతున్న మరొక గ్రహం కూడా గుర్తించామని పరిశోధకులు తెలిపారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాని కి చెందిన ఖగోళ శాస్త్ర సంస్థకు చెందిన ఖగోళ భౌతిక శాస్త్రవేత్త నిక్కు మధుసూధన్ "సౌర వ్యవస్థకు ఆవల జీవం కోసం అన్వేషణ లో ప్రస్తుత సౌకర్యాలతో నివాసయోగ్యమైన గ్రహాలలో బయోసిగ్నే చర్‌లను గుర్తించడం సాధ్యమని మేము నిరూపించాము. మనం పరిశీలనాత్మక ఖగోళ జీవశాస్త్రం యొక్కయుగంలోకి ప్రవేశిం చాము" అని అన్నారు. మన సౌర వ్యవస్థలోజీవ సంకేతాల కో సం వివిధ ప్రయత్నాలు జరుగుతున్నాయ ని, వీటిలో అంగారక గ్రహం, శుక్రుడు, వివిధ మంచు చంద్రుల వంటి ప్రదేశాలలో జీవానికి అనుకూలంగా ఉండే వాతావరణాల గురించి వివిధ వాదనలు ఉన్నాయని మధుసూధన్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర స్పెషల్ ప్యాకేజ్..

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**

హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర స్పెషల్ ప్యాకేజ్ అందుబాటులో ఉన్నాయని జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్ గురువారం తెలిపారు. భారత రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ ద్వారా భారత గౌరవ టూర్ పేరుతో ప్రత్యేకం గా దేశంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను హైదరాబాద్ నుంచి పర్యటనకు ప్యాకేజీలు తయారు చేసిందని, వీటిలో ట్రైన్ జర్నీబస్ జర్నీ హెూటల్ భోజన ఖర్చులు, గైడ్ తో సహా సైట్ సీయింగ్ ఉంటాయని అన్నారు. భారత గౌరవ టూర్ లో భాగంగా హైదరాబాద్ నుంచి ఐదు ప్యాకేజీ లలో ప్రత్యేక ట్రైన్లు ఉన్నాయని తెలిపారు. మొదటి ప్యాకేజ్ కింద ఏప్రిల్ 23 నుంచి మే రెండు వరకు 9రాత్రులు,10 రోజులలో హరిద్వార్, రిషికేష్ వైష్ణవ దేవి, ఆనంద్ పూర్, నైనా దేవి, అమృత్ సర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 18 వేల 150 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. రెండవ ప్యాకేజ్ కింద 9 రాత్రులు , 10 రోజులలో వారణాసి, పూరి ,గయా, అయోధ్య, ప్రయాగ్ రాజ్ ,కోణార్క్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 16 వేల 800 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. మూడవప్యాకేజ్ కింద 8రాత్రులు,9రోజులలో అరుణాచలం, రామేశ్వరం,తంజావూర్, కన్యాకుమారి, త్రివేంద్రం, త్రిచి,మదురై పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు.

# నెలకు మద్యం దందా 60 కోట్లపైనే

**నెల్లూరు,తెలంగాణ దిశ:**

మద్యం కుంభకోణంలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు రాజ్ కసిరెడ్డి. ఈ మొత్తం ఎపిసోడ్లో ఆయనే కర్త,కర్మ,క్రియ. ఈ కుంభకోణంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం ముమ్మరంగా వేటాడుతోంది. విచారణ కోసం పిలిచినా ఆయన లెక్క చేయలేదు. నోటీసులు ఇచ్చిన స్పందించలేదు. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు ఆయన ఇల్లు, కార్యాల యాలు, సన్నిహితులు, స్నేహితుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్ చేరుకున్న 50 మంది ఏపీ పోలీసులు తెలంగాణ పోలీసుల తోకలిసి తనిఖీలు చేపట్టారు. లిక్కర్ కింగ్ పిన్ గా ఉన్న రాజ్ కసిరెడ్డి అరెస్టు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.అయితే ఈ దర్యాప్తు బృందానికి నేతృత్వం వహిస్తున్నారు ఏఎస్పీ భూషణం. అయితే ఈ దర్యాప్తులో నమ్మలేని నిజాలు బయటకు వస్తున్నాయి. రాజ్ కసిరెడ్డి సినిమా వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేందుకు బినామీ పేర్లతో ఈడి క్రియేషన్స్ అనే సంస్థను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఇప్పటికే పలు సినిమాల నిర్మాణంలో భాగస్వామిగా కూడా ఉన్నారని గుర్తించారు దర్యాప్తు బృందం అధికారులు. మరిన్ని కొత్త ప్రాజెక్టులు చేపట్టేందుకు ఒప్పందాలు చేసుకుంటున్న తరుణంలోనే మద్యం స్కాం బయటపడినట్లు తెలుస్తోంది. అదేవిధంగా రియల్ ఎస్టేట్, పవర్ ప్లాంట్స్ లోను వాటాలు పెట్టారని చెబుతున్నారు. కసిరెడ్డి కూతురు ఇషాని పేరుతో ఓ న్నా సమస్తను సైతం నెలకొల్పారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాదులోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వాటాలు పెట్టారని? బ్లాక్ మనీని వైట్ గా మార్చేశారని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుడు. ఆయనకు మద్యం కుంభకోణంతో సంబంధం ఎలా అన్నది ఇప్పుడు ప్రశ్న. పేరుకే ఐటి సలహాదారుడు కానీ.. ఆయన ఎక్కువగా మద్యం వ్యాపారాన్ని పర్యవేక్షించాలని ఫిర్యాదులు ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా మరోవైసీపీ నేతతో కలిసి ఆయన ఈ దందా నడిపినట్లు సమాచారం.

# ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనాధికారులు



**హైదరాబాద్, జూలై 05, (తెలంగాణ దిశ) :** గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి (జీపీవో) ను నియమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందు కోసం గతంలో విఆర్వో, విఎవో గా పనిచేసినవారికి జీపీవోలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 3,454 మంది అర్హత సాధించారని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు విఆర్వో, విఎవో లకు మరో అవకాశం కల్పించి ఇందుకు సంబంధించి అర్హత పరీక్ష త్వరలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్‌తో కలిసి రెవెన్యూ సంఘాలతో సమావేశమై ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విఆర్వో, విఎవో వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యా



యని సంతృప్తి వ్యక్తం చేశారు. భూ భారతి ఫలితాలు ప్రతి పేద వాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని కోరారు. పదవులు శాశ్వతం కాదని, పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు, విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, కె. గౌతమ్ కుమార్, తెలంగాణ డిప్యూటీ కలెక్ట ర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి. లచ్చిరెడ్డి, కె. రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాములు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. రామ్‌రెడ్డి, వి. భిక్షం, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు పి.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు నిరంజ న్, రాష్ట్ర నాయకులు రమణరెడ్డి, రామకృష్ణా రెడ్డి, తెలంగాణ రెవె న్యూ సర్వీసెస్ అసోసియేషన్ సిసిఎల్ఎ యూనిట్ అధ్యక్ష , ప్రధానకార్యదర్శులు ఆర్.రాంబాబు, క్రిష్ణచైతన్య, తెలంగాణ గ్రా మ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు జి. ఉపేందర్ రావు, లక్ష్మీ నరసింహా తదితరులు పాల్గొన్నారు.



# సీఎంరేవంత్ ఆలోచనల వేగాన్ని అందుకోవాలి

- 2036 ఒలంపిక్స్ పతాకలే లక్ష్యంగా పని చేయాలి
- క్రీడాభివృద్ధి కోసం క్షేత్రస్థాయి పర్యటనలు
- క్రీడా శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్, జూలై 05, (తెలంగాణ దిశ) :** క్రీడలను శిఖర స్థాయికి చేర్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు క్రీడా శాఖ పని తనంలో కొత్తదనం కనిపించాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం సచివాలయంలోని తన చాంబర్ లో క్రీడాశాఖపై స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ గతంలో జరిగిన వైఫల్యాలను, అలసత్వాన్ని పక్కనపెట్టి నూతన ఒరవడితో క్రీడా శాఖ పని తనంలో కొత్తదనం కనిపించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు క్రీడా శాఖ పనితనం ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన సూచించారు. 2036 ఒలంపిక్స్ లో పతకాలు లక్ష్యంగా తెలంగాణ క్రీడా శాఖ పనిచేయాలని, చిత్తశుద్ధితో పని చేస్తే లక్ష్యాన్ని సాధించడం సులభతరమేనని అన్నారు.

### క్షేత్రస్థాయి పర్యటనలు

క్రీడారంగంలో సమూల మార్పు కోసం కార్యాలయాల్లో కూర్చుంటే సాధ్యం కాదని,కార్య క్షేత్రంలోకి వెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు. క్రీడా కార్యక్రమాల విజయవంతం కొరకు, క్రీడా శాఖ పని తీరుమెరుగుదల కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తామనిఅన్నారు. అదిలాబాద్, కరీంనగర్ తో పాటు ప్రతి అకాడమీని సందర్శించి విద్యార్థులు, కోచ్ లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చిస్తామని తెలిపారు.

### క్రీడా రంగా నిష్ణాతులతో చర్చలు

రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం క్రీడారంగా నిపుణులు నిష్ణాతులతో చర్చిస్తామని, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. త్వరలో అన్ని క్రీడాసంఘాల ప్రతినిధులతో కోచ్ లతో క్రీడారంగా నిపుణులతో విడివిడిగా సమావేశమై వారి ఆలోచనల





ను తీసుకొని క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

### పాఠశాల స్థాయి నుండి క్రీడల అభివృద్ధి

క్రీడల అభివృద్ధి కొరకు క్రీడా శాఖ ఒకటే కృషి చేస్తే సరిపోదని, పాఠశాల విద్యాశాఖతో సమన్వయం చేసుకొని పాఠశాల స్థాయి నుండే క్రీడాకారులను గుర్తించాలని గురుకుల విద్యాలయాల్లో ఉన్న మంచి ప్రతి గల క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యువజన అభివృద్ధి పర్యాటక మరియు క్రీడలు ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు ఇంజనీరింగ్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# కలల మేటి.. హైదరాబాద్ ఐఐటీ..!


**హైదరాబాద్,తెలంగాణ దిశ:** అదోరంగుల కలల ప్రపంచం..ఆకాశాన్ని అంటేఎత్తైన మేడలు.. చుట్టూ పచ్చటి వాతావరణం... ఎటు చూసినా విద్యార్థుల కోలాహలం.. అక్కడికి వెళ్ళాక చూస్తుంటే ఏదైనా విదేశాలకు వచ్చామా అన్నట్టు ఉంటుంది అక్కడి వాతావరణం. ఎలాగైనా అందులో ఒక్క సీటు అయిన సాధించాలని కష్టపడి చదివేవిద్యార్థుల కలలకు వేల్పుగా మారింది. భారతదేశ రాష్ట్రపతి నుంచిఎంతో మంది మంత్రులు, మేధావులు, ఇతర దేశాలకు చెందిన ప్రముఖులు ఇక్కడికి వస్తూ, వెళ్తుంటారు. అదే సంగారెడ్డి జిల్లా కంది ఐఐటీ హైదరాబాద్. స్థాపించిన 16 సంవత్సరాలలోనే దేశ ఐఐటీలోని మేటిగా నిలుస్తూ వస్తున్నది. ఐఐటీ హైదరాబాద్ ఇన్నోవేషన్ కు కేంద్ర బిందువుగా నిలిచింది. ఇక్కడ నిత్యం ఏదో ఒక సరికొత్త పరిశోధనలు విద్యార్థులు చేస్తూనే వస్తున్నారు. ఇందులో భాగంగానే 2023 అక్టోబర్ నెలలో డ్రైవర్ రహిత వాహనాలను తయారు చేసి వాటిని విజయవంతంగా ఇక్కడి క్యాంపస్ రోడ్ల పై తిప్పుతున్నారు. ఇప్పటికే క్యాంపస్ లో ఈ డ్రైవర్ లెస్ వాహనాలు విద్యార్థులను కాలేజీ ప్రాంగణంలో తమ తమ గమ్యస్థానాలకు చేరుస్తుండడం విశేషం. వీటితో పాటు అనేక పరిశోధనలను ఈ క్యాంపస్ నిత్యం చేస్తూ సక్సెస్ అవుతూ వస్తుంది. ఇందులో గ్రాడ్యుయేషన్ పట్టా పొందిన అనంతరం ఇక్కడి విద్యార్థులు 260 స్టార్టప్ కంపెనీలు స్థాపించారు. ఈ స్టార్ట్ అప్ కంపెనీలతో మొత్తం 1100 మందికి పైగా ఉద్యోగ అవకాశాలతో పాటు రూ.1500 కోట్ల పైచిలుకు రెవెన్యూ లాభాన్ని ఆర్జించిన ఘనత వారికి దక్కింది.దేశంలో మొత్తం 23 ఐఐటీలు ప్రస్తుతం ఉన్నాయి. ప్రతిఏటా వాటి, వాటి పరిశోధన ప్రతిభను బట్టి ర్యాంకింగులను కేటాయిస్తారు. ప్రస్తుతం ఐఐటీ హైదరాబాద్ దేశ ఐఐటీలో 8వ ర్యాంకును సొంతం చేసుకుంది. అలాగే (ఎన్ఐఆర్ఎఫ్) నేషనల్ ర్యాంకింగ్ లో 3వ స్థానంలో నిలిచి తన సత్తాను చాటుకుంది. ఇక్కడ చేసే పరిశోధనలకు భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ఇతర దేశాల ప్రముఖులుపరిశోధకులు విద్యావంతులు భేష్ అంటూ మెచ్చుకుంటున్నారు. ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌కు ఈనెలజాతీయ ప్రతిష్ట హోదా దక్కడంతో మరో మైలురాయిని ముందుకు దాటింది. ఈహోదా ద్వారా 1961ఆదాయపు పన్ను చట్టం, సెక్షన్ 80 జీ ప్రకారం ఐఐటీ హైదరాబాద్ కు ప్రముఖులు, దాతలు ఇచ్చే విరాళాలలో 100 శాతం పన్ను మినహాయింపు ఉంటుంది. గతంలో 50 శాతం ఉన్న ఈ పన్ను మినహాయింపు ఈ హోదాతో 100 శాతానికి రావడంతో ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తద్వారాఈ క్యాంపస్ లో మరిన్ని దేశానికి ఉపయోగపడే ఎన్నో పరిశోధనలు వెలుగులోకి తీసుకు రావడం ఖాయం అంటూ ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ మూర్తి స్పష్టం చేస్తున్నారు.

# గోశాల వ్యవహారంతో ఉద్రిక్తత..?

**తిరుపతి(తెలంగాణ దిశ) :**టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీమాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని అన్నారు. తాను ఒక్కడినే రావడానికి సిద్ధమని.. టీడీపీ నేతలు వెళ్లిపోయాక అనుమతిస్తే ఏం ఉపయోగమని అన్నారు. పోలీసుల బలగాలతో నిర్బంధించడం దారుణమన్నారు. కాగా అంతకుముందు పద్మావతి పురంలో భూమన కరుణాకరరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు భారీగా మోహరించారు. గోశాలకు వెళ్లేందుకు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి సిద్ధమయ్యారు. దీంతోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపై పడుకుని పోలీసులు తీరుపై నిరసన తెలిపారు.గోశాలల్లో మూగ జీవాల మృతిపై రాజకీయ రగడ జరుగుతోంది. వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలకు గుంపులుగా రావద్దని వైసీపీ నేతలకు తిరుపతి పోలీసుల సూచించారు. గోశాలలో గోవుల మృతికి సంబంధించి కూటమి ప్రజా ప్రతినిధులు.. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సవాళ్లపై పోలీసు శాఖ గురువారం ఈ ప్రకటన విడుదల చేసింది. కార్యకర్తలతో కాకుండా గన్ మెన్‌లతో గోశాలను సందర్శించి, మీడియాతో మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వెళ్లిపోవాలని భూమన కరుణాకరరెడ్డికి పోలీసులు సూచించారు. శాంతి ర్యాలీ పేరుతో వందలాది కార్యకర్తలతో కాకుండా గన్ మెన్ లతో గోశాలను సందర్శించి మీడియాతో మాట్లాడవచ్చని కూటమి ఎమ్మెల్యేలు, నాయకులను పోలీసులు కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే అర్ధరాత్రి నుంచే తనను, తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని మాజీ ఛైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. యాభై మందికి పైగా పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టారని, తిరుపతి ఎస్పీ గోశాలలోని నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎస్పీతో కూడా ప్రభుత్వం అబద్ధం చెప్పిందని భూమన పేర్కొన్నారు. తమని గోశాల వద్దకు పంపలేదని, అందుకే రోడ్డుపై బైఠాయించామని భూమన చెప్పారు. ఎస్పీ గోశాలపై కూటమి నేతలు, భూమన పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గోశాల రావాలని సవాల్ విసిరిన వెంటనే నేను సిద్ధం అంటూ చాలెంజ్ స్వీకరించాను. నాతో సహా మా నేతలందరినీ హౌస్ అరెస్టు చేశారు. యాభై మందికి పైగా పోలీసులు నా ఇంటిని చుట్టుముట్టారు. నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారు.

# శిల్పారామంలో అలరించిన హిందూస్తానీ గాత్రం







**శేరిలింగంపల్లి, జూన్ 05, (తెలంగాణ దిశ) :** మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఫ్యూషన్ స్కూల్ అఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ విద్యార్థులు హిందుస్తానీ గాత్రం,కథక్, భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. హిందుస్తానీ గాత్రంలో రాగ్ యమన్, రాగ్ దుర్గ, రాగ్ భైరవి మొదలైన రాగాలను దృశ్య, ఇషాన్వి, ఆరుషి, దియా, దర్శిని మొదలైనవారు గీతాలాపన గావించారు. కథక్ నృత్య ప్రదర్శనలో దుర్గ స్తుతి, హోలీ, తరణ తీన్తాల్ అంశాలను చవి, శ్రియ, షీలా, ఖుషి, తనిష్క, బియాంకా మొదలైనవారు ప్రదర్శించారు. భరతనాట్య ప్రదర్శనలో శ్లోకాంజలి, సరస్వతి పుష్పాంజలి, పదం, తిల్లాన అంశాలను సాక్షి, అధ్య, వైభవి, మీరా, ఆకాంక్ష, సహస్రలు ప్రదర్శించి మెప్పించారు.

# అటకెక్కిన మొక్కల పెంపకం..!

## ఎక్కడా కానరాని నర్సరీల హడావిడి!



**నిజామాబాద్,తెలంగాణ దిశ:**తెలంగాణలో చేపట్టిన హరితహారం మంచి ఫలితాలు ఇచ్చింది. అయితే అందులో మంచిచెడులను విశ్లేషించి ముందుకు సాగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఎక్కడా ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొక్కలను నాటాలని సోషల్ ఫారెస్ట్, ఈజీఎస్ శాఖల అధికారులు దృఢనిశ్చయంతో గతంలో పనిచేశారు. కోతులు వాపస్ పోవాలన్న కెసిఆర్ నినాదాం కూడా బాఆనే పనిచేసింది. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. మానవజాతి మనుడగకు చెట్లు సజీవసాక్ష్యం. వృక్షాలు అంతరించడం వల్లనే సరైన వర్షాలు కురువడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. వరుణ దేవుడు కరుణించడంతో చాలాచోట్ల నాటిన మొక్కలు జీవం పోసుకున్నాయి. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇది నిరంతరాయంగా కొనసాగాలి. దీనికి పెద్దపీట వేయాలి. హరితహారాన్ని ఒక మహోత్తర ఉద్యమంగా ముందుకు తీసుకెళ్ళాలని కెసిఆర్ సన్నాహాలు చేసారు. మొక్కలు నాటించి ఈజీఎస్ కూలీల ద్వారా నాటిన మొక్కల చుట్టూ రక్షణ కంచెలు సైతం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసారు. గత హరితహారంలో పాఠశాల, ప్రభుత్వ దవాఖాన, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరుపట్టేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో వివిధ శాఖల ఆధ్వర్యంలో పండ్లు, పూలు, అటవీ, మిశ్రమ జాతి మొక్కలతో ఇతర మొక్కల పెంపకాన్ని చేపట్టింది. వన విభాగం కింద ఒకటి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను నెలకొల్పి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీల్లో పండ్ల విభాగంలో జామ, కానుగ, చింత, నీలగిరి, కుంకుడు, వెదురు, వంటి మొక్కలు పెంచారు నర్సరీలో ఉన్న మొక్కలకు నీరుపట్టి బతికించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుంటూ, ఆయా నర్సరీ బాధ్యులకు ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తూ, వాటిని సందర్శిస్తూ, మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే జూలైలో కార్యక్రమం ప్రారంభం అయ్యేది. కానీ అటవీశాఖ మంత్రిగా కొండా సురేఖ అడవుల రక్షణ పెంపకంపై ఎక్కడా శ్రద్ధ పెట్టడం లేదు. నిరంతరాయంగా మొక్కలు పెంచే విధంగా కార్యాచారణ చేయడం లేదు. దీంతో మొక్కల పెంపకం అటకెక్కింది.

## ధాన్యం సేకరణలో పొరుగు కూలీలు

# ఏటా తరలివస్తున్న వేలాదిమంది



**నిజామాబాద్,,తెలంగాణ దిశ:**జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమయం పట్టనుంది. ప్రతి సీజన్‌లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామాల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంట వెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉంది. ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మంది కూలీల అవసరం ఉంటుందని అంచనా. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలు కు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయంలో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉంది. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోకపోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్‌లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయా లని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువ గ్రామా ల్లో రైతులు వరి కోతలు మొదలుపెట్టినందున కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగానే ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేసి కొనుగోలు ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. సమయం తక్కువగా ఉన్న ఏ ఇబ్బందులు లేకుండా కొ నుగోలు జరిగేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినందున మొదట కొన్ని రోజులు చిన్న చిన్న సమస్యలు ఏర్పడిన వాటిని పరిష్కరించుకుంటూ ధాన్యం సేకరణ పూర్తిచేస్తామని వారు తెలిపారు. సమయం తక్కువ ఇచ్చిన గన్నిబ్యాగులు, ఇతర ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.

# వసతుల్లేవు.. పర్యవేక్షణ లేదు

**నరసరావుపేట,తెలంగాణ దిశ:**నరసరావుపేట రామిరెడ్డిపేటలోని పోస్టుమెట్రిక్ వసతి గృహంలో సిగరెట్ పీకలు, మద్యం సీసాలు గుట్టలుగా మద్యం సీసాలు.. విచ్చలవిడిగా సిగరెట్ పీకలు.. తిరగని ఫ్యాన్‌లు.. పనిచేయని స్విచ్‌బో ర్డులు.. అపరిశుభ్ర పరిసరాలు.. జిల్లాలోని పలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు ఇవి. ఇంటర్ డిగ్రీ చదివే విద్యార్థులుండే వసతి గృహాల్లో సౌకర్యాలు కొరవడ్డాయి. బాగా చదువుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడ తారని గ్రామాల నుంచి పట్టణాలకు పంపించి ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్పిస్తే అక్కడ ఉండే వాతావరణం చూసి విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. పలు వసతి గృహాల్లో విద్యార్థులు పక్కదారి పట్టేలా పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపి సమస్యలు పరిష్కరించకుంటే విద్యార్థుల భవిష్యత్తు అంధకారమేనని విద్యావేత్తలు ఆవేదన చెందుతున్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లోనే ఇలాంటి వాతావరణం కనిపిస్తోంది. జిల్లాలో పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో వార్డెన్ల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఎస్సీ వసతి గృహాలనే తీసుకుంటే జిల్లాలో 11 వసతి గృహా లుండగా.. ఇందులో ఏడింట్లో రెగ్యులర్ వార్డెన్లు ఉండగా.. నాలుగు చోట్ల ఇన్‌ఛార్జిలతో నడిపిస్తున్నారు. 14 బీసీ వసతి గృహాల్లో ఒకచోట ఇన్‌ఛార్జి వార్డెన్ ఉన్నారు. గిరిజన వసతి గృహాల్లో మాత్రం మూడుచోట్లా రెగ్యులర్ వార్డెన్లు ఉన్నారు. వసతి గృహాల్లో వార్డెన్లు లేక విద్యార్థుల ఇష్టా రాజ్యం అవుతోంది. అడిగేవారు లేకపోవడంతో రాత్రిళ్లు కొన్నిచోట్ల మద్యం సీసాలను నేరుగా వసతిగృహాలకే తీసుకొస్తున్నారు. కొందరు ధూమపానం కూడా చేస్తున్నట్లు సమాచారం. కళాశాల విద్య కోసం గ్రామాల నుంచి పట్టణాలకు రావడం.. కొత్త స్నేహాలు.. బిర్యానీ.. మందు.. సిగరెట్.. వంటి అలవాట్లతో విద్యార్థులు పక్కదారి పడుతున్నారు. ఇలాంటి



అలవా ట్లకు వసతిగృహాలు నిలయాలుగా మారడం బాధాకరం. నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, మాచర్ల, చిలకలూరిపేట వంటి పట్టణాల్లో ఉండే పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. కొన్నింటికి సొంతభవనాలు లేవు.

అద్దె భవనాల్లో నడిపిస్తున్నారు. ఫ్యాన్లు తిరగవు. కొన్నిచోట్ల అయితే ఫ్యాన్లను ధ్వంసం చేస్తున్నారు. స్విచ్‌బోర్డు ఊడిపోయి.. విద్యుత్తు తీగలు వేలాడుతూ భయంకరంగా ఉన్నాయి.

కిటికీలు,తలుపులు ఊడిపోయాయి. మరుగుదొడ్ల సంగతి సరేసరి. ఆహారం కూడా నాణ్యత ఉండడం లేదని పలువురు చెబుతున్నారు. జిల్లా కేంద్రం రామిరెడ్డిపేటలో ఉండే వసతిగృహం పరిస్థితి తీసికట్టుగా ఉంది.ఎక్కడి కక్కడ చెత్త.. మద్యం సీసాలు,సిగరేట్ పీకలు కనిపిస్తున్నాయి. వసతి గృహంలోకి అడుగుపెట్టగానే దుర్వాసన వస్తోంది. ఇలా ఉండబట్టే విద్యార్థుల సంఖ్య కూడా ఆయా వసతిగృహాల్లో రానురాను తగ్గిపోతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సందర్శించి గాడినపెట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నిబంధనలు గాలికి..!-ప్రజల ప్రాణాలతో చెలగాటం

**తిరుపతి,తెలంగాణ దిశ:** తిరుపతికి చెందిన ఓ యువతి గర్భం దాల్చింది. దాన్ని పోగొ ట్టుకునేందుకు మందుల కోసం తిరుపతిలోని ప్రైవేటు దుకాణాన్ని ఆశ్రయించింది. డాక్టరు చీటీ లేకుండా మందులు ఇవ్వకూడదని, అలా ఇవ్వాలంటే అదనంగా నగదు చెల్లించాల్సి వస్తుందని దుకాణదారుడు చెప్పాడు. గత్యంతరం లేక ఎమ్మార్పీ కంటే రెండింతల ధర పెట్టి మందులు కొనుగోలు చేసింది. వాటిని ఇష్టానుసారం వాడటం వల్ల తీవ్ర రక్తస్రావమై ప్రాణం మీదకు తెచ్చుకుని ఆస్పత్రి పాలైంది. శ్రీకాళహస్తికి చెందిన సురేష్ తన ఐదేళ్ల కుమారుడు దగ్గు, జలుబుతో బాధపడుతుండటంతో పట్టణంలోని ఓ మందుల దుకాణానికి వెళ్లి విషయం చెప్పాడు. దుకాణ యజమాని మందులు ఇచ్చి, మూడు రోజులు వాడమని చెప్పాడు. ఆ మందులు వాడినా ఎలాంటి ఉపయోగమూ లేకపోగా బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమించింది. చివరకు డాక్టరు దగ్గరకు వెళ్లారు. బాలుడిని రెండు రోజులు ఆస్పత్రిలో ఉంచి రూ.10 వేలు ఖర్చు పెట్టాల్సి వచ్చింది. జిల్లాలో ఇటువంటి ఘటనలు నిత్యం వెలుగు చూస్తున్నా సంబంధిత వైద్యాధికారులు కట్టడి చేసే దిశగా చర్యలు చేపట్టడం లేదు. జిల్లావ్యాప్తంగా 2,700 లైసెన్సు కలిగిన మందుల దుకాణాలు ఉంటే అందులో తిరుపతిలో 600లకు పైగా ఉన్నాయి. లైసెన్సు లేకుండా 500కు పైగా కొనసాగుతున్నాయి. వీటి పరిధిలో సగటున రోజుకు రూ.6 నుంచి 8 కోట్ల వ్యాపారం జరుగుతోంది. అర్హత లేకనే మందుల (ఔషధ) దుకాణాలు పెట్టేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వైద్యుల సిఫారసు లేకుండా ఇస్తున్న మందులతో రోగుల ప్రాణాల మీదకు వస్తోంది. మందుల దుకాణం ప్రారంభించాలంటే ముందుగా ఔషధ నియంత్రణ అధికారుల అనుమతి తీసుకోవాలి. దుకాణంలో డీఫార్మసీ పూర్తి చేసిన ఫార్మాసిస్టు తప్పక అందుబాటులో ఉండాలి. అనుమతి వారి పేరుతోనే ఉండాలి. మందుల



విక్రయాలు పూర్తిగా డాక్టరు చీటి ఉంటేనే విక్రయించాలి. కొనుగోలు చేసిన, విక్రయించిన మందుల వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలి. ఇరకు గదుల్లోనూ దుకాణాలకు అనుమతులు ఇచ్చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. జిల్లాలో ఔషధ నియంత్రణ పరిపాలన సహాయ సంచాలకులు ఒకరు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఇద్దరు ఉన్నారు. వీరు మందుల దుకాణం ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో కొలతలు, నిబంధనలు పరిశీలించాలి. నెలలో ఒకసారైనా దుకాణాలను తనిఖీ చేయాలి. ఆ దిశగా ఎక్కడా కనిపించడం లేదు. ముడుపులు అందుతుండడం వల్లే అటువైపు చూడడం లేదన్న విమర్శలున్నాయి. దుకాణాలు పక్క ప్రాంతాల్లోకి మార్చుకోవాలన్నా లేదా ఐదేళ్లకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలన్నా అదనంగా ముడుపులు చెల్లించాల్సి వస్తోందని విక్రయదారులు వాపోతున్నారు. ఇదే వ్యవహారంలో ఇటీవల గూడూరులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి చిక్కారు.

## విద్యుత్తు పరికరాల

# అంచనా వ్యయాలు ఏపీలో ఎక్కువ



**కర్నూలు,తెలంగాణ దిశ:**దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు పరికరాల అంచనా వ్యయాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అదుపు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఛైర్మన్ జస్టిస్ సి.నాగార్జునరెడ్డి అన్నారు. కర్నూలులోని ఏపీఈఆర్సీ కార్యాలయంలో నిర్వహించిన 'రాష్ట్ర విద్యుత్తు సమన్వయ ఫోరం' సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. రాష్ట్రంలోని విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ 'సమీకృత స్వచ్ఛ ఇంధన విధానం'లోని ముఖ్య అంశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అన్నిరకాల విద్యుత్తు వినియోగదారులకు ఉపయుక్తంగా ఉండేలా 2024-25 నుంచి 2028-29 ఆర్థిక సంవత్సరం వరకు ఐదేళ్లపాటు అమలులో ఉండే రాష్ట్ర విద్యుత్తు ప్రణాళికను తీర్చిదిద్దినట్లు గుర్తుచేశారు. సమీకృత స్వచ్ఛ ఇంధన విధానానికి అనుగుణంగా ఆ రాష్ట్ర ప్రణాళికను అవసరం మేరకు పునఃసమీక్ష చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని విద్యుత్తు సంస్థలు ఏటా డిసెంబరు నెలాఖరుకల్లా.. ఆ తర్వాత ఆర్థిక సంవత్సరానికి అమలుచేసే 'కాస్ట్‌డేటా'కు ఏపీఈఆర్సీ అనుమతి తీసుకోవాలని గుర్తుచేశారు. ప్రతి విద్యుత్తు పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్తు నియంత్రణ మండలి తరపున ఒక ప్రత్యేకాధికారిని నియమించామని తెలిపారు. వారు సంస్థ పరిధిలోని లైన్లు, ఉప కేంద్రాలు తనిఖీ చేసి భద్రతా చర్యల నిమిత్తం తగిన సలహాలు, సూచనలు చేస్తారని.. వాటిని కమిషన్ ఆదేశాలుగా పరిగణించి పంపిణీ సంస్థలు అమలుచేయాలని పేర్కొన్నారు. వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్తు పంపిణీ సంస్థ పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర విద్యుత్తు ప్రణాళిక ఉద్దేశాలు, లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీసభ్యులు ఠాకూర్ రామ్‌సింగ్, వెంకటరామరెడ్డి, పంపిణీ సంస్థల సీఎండీలు పి.రవి, సంతోష్‌రావు, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, ఎన్టీపీసీ, సెకి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగని ఇసుక అక్రమాలు-అడ్డుకున్న గ్రామస్తులు

చౌడేపల్లె: వైసీపీ ప్రభుత్వం మారినా ఇసుక అక్రమాలు ఆగడం లేదు. తాజాగా ఇసుక అక్రమ తవ్వకాలను లద్దిగం గ్రామస్తులు అడ్డుకున్న సంఘటన ఆదివారం చౌడేపల్లె మండలంలో జరిగింది. చౌడేపల్లె, పుంగనూరు మండ లాల్లో అతిపెద్ద చెరువుల్లో లద్దిగం చెరువు కూడా ఒకటి. మొత్తం 750 ఎకరా (చౌడేపల్లె మండలంలో 500, పుంగనూరు మండలంలో 250 ఎకరా)ల్లో విస్తరించి ఉంది. ఈ చెరువు ఆయకట్టు కింద లద్దిగం, బండ్లపల్లె, కొత్తపల్లె, తిర్ణింపల్లె, మలసముద్రం, అంకుతోటపల్లె, పుదిపట్ల గ్రామాలకుచెందిన సుమారు వెయ్యి ఎకరాలపైనే ఆయకట్టు భూములను రైతులు సాగు చేస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను కొన్నేళ్లుగా ఈ చెరువులో తవ్వేసి.. తరలించి.. కోట్లు గడించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా టీడీపీ నా యకుల అండతో నెల్లూరు జిల్లాకు చెందిన కొందరు వైసీపీ నాయకులు ఇసుక అక్రమ తవ్వకాలు ఆపలేదు. గత ప్రభుత్వంలో నోరు తెరవడానికి కూడా భయపడిన మేము.. ప్రస్తుతం ధైర్యం చేసి, తవ్వకాలను అడ్డుకున్నాం. మమ్మల్ని చూసి అక్కడ పనిచేస్తున్న వారు యంత్రాలను వదిలి వెళ్లిపోయారు. చెరువులో సుమారు 40 నుంచి 50 అడుగుల లోతు వరకు మ ట్టిని తవ్వేసి.. ఇసుక తీసేస్తున్నారు. నదిని తలపించేలా తవ్వేయడం వల్ల చెరువు రూపు కోల్పోవటంతోపాటు, భూగర్భ జలాలూ అడుగంటిపోతున్నాయి. దీనిపై గతంలో, ప్రస్తుతం ఎన్నిమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. జిల్లాలో గుర్తించిన ఇసుక పాయింట్లలో యంత్రాలతో తవ్వుతున్నట్లు తెలిసినా, అక్రమంగా తరలిస్తున్నా.. పార్టీలకు అతీతంగా కేసులు నమోదు చేస్తున్నారు. జీడీనెల్లూరు మండలంలో ఇటీవల యంత్రాలతో ఇసుకను తమిళనాడుకు తరలిస్తున్నారని తెలుసుకున్న అధికారులు దాడులు చేసి.. మిషనరీని సీజ్ చేశారు. మా చెరువును రక్షించుకోవాలన్న ఉద్దేశంతో తవ్వకాలను అడ్డుకున్నాం. కలెక్టర్ స్పందించి తవ్వకాలు జరగకుండా చేసి, చెరువును బాగు చేయించాలి. తహసీల్దార్ హనుమంతును వివరణ కోరగా.. చెరువులో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు తెలియగానే తమ సిబ్బందితో వెళ్లి అక్కడున్న ఐదు ఎక్స్‌కవేటర్లు, ఓ టిప్పర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో తమ సిబ్బంది అక్కడికి వెళ్లి పనులను ఆపించామన్నారు. అలాగే తహసీల్దార్ ఆదేశాలతో పనులు జరగకుండా తమ సిబ్బందిని అక్కడే బందోబస్తు పెట్టినట్లు వివరించారు.



# చిరస్థాయిగా నిలిచేలా తాండవ ఎత్తిపోతల: అయ్యన్న

నాతవరం: 'యాభై ఏళ్ల రాజకీయ జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోయేలా తాండవ ఎత్తిపోతల పథకాన్ని సాధించి ఆయకట్టు భూములను సస్యశ్యామలం చేస్తా'నని సభాపతి అయ్యన్నపాత్రుడు హామీ ఇచ్చారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గొలుగొండపేట నుంచి వెదురుపల్లి వరకు రోడ్డు నిర్మాణానికిశంకుస్థాపన చేశారు. ఎత్తిపోతలకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేసినట్లు చెప్పారు. గబ్బాడ యార్డులో అక్రమంగా ఇసుక నిల్వ చేసిన సంస్థకు రూ. 20 కోట్ల జరిమానా విధించేలా చేశానన్నారు. గబ్బాడ యార్డులో అక్రమంగా ఇసుక నిల్వ చేసిన సంస్థకు రూ. 20 కోట్ల జరిమానా విధించేలా చేశానన్నారు. ఈ ఇసుకను రవాణా ఛార్జీలు చెల్లించి ఎవరైనా తీసుకువెళ్లవచ్చని ఈ ఇసుకను రవాణా ఛార్జీలు చెల్లించి ఎవరైనా తీసుకువెళ్లవచ్చని సూచించారు. నాతవరం మండలం లోరహదారులఅభివృద్ధిని వైకాపా ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. వెదురుపల్లి, మన్యపురట్ల, కాకరాపల్లి రహదారుల నిర్మాణానికి రూ. 3 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. నాయకుల మధ్య





కుమ్ములాటలు సరికాదని, పనిచేసే వారికే పదవులని స్పష్టం చేశారు. ప్రతిఒక్కరూ తెదేపా సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని సూచించారు. ఆర్‌డీఓ రమణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్నపూర్ణాదేవి, నాయకులు సూర్యచంద్ర, సత్యనారాయణ, రమణ, సత్తిబాబు పాల్గొన్నారు.

# ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా తెగువ అభినందనీయం..!

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహితంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శత్రువులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను



సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# వ్యర్ధ రహిత దిశగా కేరళ అడుగులు..

## - హరిత కర్మ సేనతో చెత్త సేకరణ
## - స్థానిక సంస్థల ద్వారా ఉపాధి కల్పన



కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల కవితకు కాదేది అనర్హం అన్నారు మహాకవి శ్రీశ్రీ. అలానే సంపద సృష్టించేందుకు కాదేది అనర్హమని కేరళలోని వామపక్ష ప్రభుత్వం నిరూపిస్తోంది. చెత్త నుంచి కూడా అక్కడి ప్రభుత్వం సంపద సృష్టిస్తోంది.

ఆ రాష్ట్రంలో బ్రహ్మపురం డంపింగ్ యార్డు వద్ద జరిగిన ప్రమాదంతో అప్రమత్తమైన ఆరాష్ట్ర ప్రభుత్వం మరోచోట అలాంటి సంఘటన జరగకూడదని నిర్ణయించు కుంది. అందులో భాగంగానే రాష్ట్రాన్ని వ్యర్ధ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తోంది. వేల మంది మహిళలకు ఉపాధి కల్పిస్తూ పర్యావరణ రక్షణకు పాటుపడుతోంది. హరిత కర్మ సేన(గ్రీన్ యాక్షన్ ఫోర్స్) పేరుతో 37 వేల మంది మహిళలకు ఉపాధి కల్పిస్తోంది.

**హరిత కర్మ సేన పనేమిటీ?**: రాష్ట్రంలో ఉన్న హరిత కర్మ సేన (మహిళలు) ప్రతి ఇంటి నుంచి సేంద్రీయ, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను విడివిడిగా సేకరిస్తారు. ఈ చెత్త సేకరణకు అక్కడి స్థానిక సంస్థలు కొంత డబ్బులను అందిస్తాయి. ఇలా చెత్త సేకరణ ద్వారా ప్రతి ఒక్కరూ నెలకు సుమారు రూ.15 వేల వరకు ఆదాయం అర్జిస్తున్నారు. వీరికి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, వాహనాలు, యూనిఫాం, గుర్తింపు కార్డులను స్థానిక సంస్థలే అందిస్తాయి. చెత్త సేకరణ కోసం ప్రతి ఇంటి నుంచి స్థానిక సంస్థలు రూ.100 వసూలు చేస్తాయి. సేకరించిన వ్యర్థాలను దగ్గర్లోని స్థానిక సంస్థల ఆధ్వర్యంలో నడిచే చెత్త నిర్వహణ ప్లాంట్లకు తరలిస్తారు.

రోడ్డు నిర్మాణంలో ప్లాస్లిక్ వ్యర్థాలు: కర్మచారుల నుంచి సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను రెండుగా విభజిస్తారు. రీసైకిల్ (మరలా ఉపయోగించే) అయ్యే ప్లాస్టిక్, ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌గా విభజిస్తారు. ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌ను సేకరించి మిషన్ల ద్వారా చిన్న ముక్కలుగా చేస్తారు. వీటిని తారురోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తారు. అదేవిధంగా సిమెంట్ తయారుచేసే కంపెనీలకు గానీ అందిస్తారు. ఈ కంపెనీల్లో ఈ ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా సిమెంట్‌ను తయారుచేస్తారు. ప్రస్తుతం ప్లాస్టిక్ కాలుష్యం అత్యంత తీవ్రమైన పర్యావరణ సమస్యల్లో ఒకటిగా ఉంది. ఇలాంటి వినూత్న పరిష్కారాలు ఈ వ్యర్థాలను విలువైన వనరుగా మారుస్తున్నాయి. అలాంటి ఒక పరిష్కారమే రోడ్డు నిర్మాణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించడం. దీనివల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా ఖర్చు కూడా తగ్గుతోంది. సేంద్రీయ వ్యర్థాలతో ఎరువు: సేంద్రీయ వ్యర్థాలను ఎరువుగా మార్చే విధానాన్ని కూడా కేరళ ప్రభుత్వం చేస్తోంది. సేంద్రీయ వ్యర్థాలను సేకరించి అక్కడి ప్లాంట్లకు పంపుతోంది. వీటిని అక్కడ కొన్ని రసాయనాలతో శుద్ధికరణ చేస్తోంది. ఈ ఎరువు తయారు కావడానికి సుమారు 45 రోజుల సమయం పడుతోంది. 100 కేజీల వ్యర్థాలకు కేవలం 15 కేజీలు మాత్రమే వస్తుంది. ఈ వ్యర్థాల ద్వారా వచ్చిన ఎరువును పట్టణాల్లో ఉండే వారు మొక్కల పెంపకం కోసం ఉపయోగిస్తున్నారు. ఈ ఎరువును పంపిణీ చేసేందుకు వారికి ఒక బుట్టను స్థానిక సంస్థలు అందిస్తాయి. మురుగునీటి శుద్ధి: నగరంలో ఉన్న మురుగునీటిని శుద్ధి చేసి వ్యవసాయ, భవన నిర్మాణ రంగాల్లో ఉపయోగిస్తోంది. నగరంలోని మురుగునీటికి శుద్ధి చేసే ప్లాంట్‌కు పంపుతారు. ఇక్కడ ఏడు దశల్లో శుద్ధికరణ జరుగుతోంది. వివిధ దశల్లో నీటి నుంచి వచ్చే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలతో పాటు ఇసుక వంటివాటిని వేరు చేస్తోంది. చివరి దశలో క్లోరినేషన్ చేస్తోంది. వీటిని వ్యవసా యంతోపాటు భవన నిర్మాణ రంగాల్లో ఉపయోగిస్తోంది. బ్రహ్మపురం అగ్నిప్రమాదంతో అప్రమత్తం: కేరళ రాష్ట్రం కొచ్చిలో ఉన్న బ్రహ్మపురం డంపింగ్ యార్డులో 2023 మార్చి 2న పెద్దయెత్తున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మొత్తం 110 ఎకరాల్లో ఈ యార్డు ఉంది. ఈ అగ్ని ప్రమాదం అదుపులోకి రావటానికి సుమారు 12 రోజులు పట్టింది. ఈ సమయంలో చుట్టుపక్కల ఉన్న ప్రజలు తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడ్డారు.

ఈ సంఘటనతో కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. మరోసారి ఇలా జరగకుండా ఉండాలని ధృడంగా నిశ్చయించుకుంది. చెత్తను ఒకేచోట చేర్చకుండా ఉండటంతో పాటు, వచ్చిన చెత్తను ఏం చేయాలో ఆలోచించి ఈ కార్యక్రమాలను రూపొందించింది. అంతక ముందు కేరళ వ్యాప్తంగా 59 డంపింగ్ యార్డులు ఉన్నాయి. ఇప్పుడు వీటిల్లో 24 యార్డులను మొత్తం ఖాళీ చేయిం చింది. మిగిలిన 35ను కూడా ఖాళీ చేయిస్తోంది.

# పాఠాల్లో ప్రచారమా..?




చరిత్ర లేనివాళ్లు చరిత్రను వక్రీకరిస్తారు. తాము లేని చరిత్రలోకి తామే అధినాయకులైనట్టు అడ్డదారిన జొరబడతారు. ఇందుకు అడ్డొచ్చేఅసలు చరిత్రను తొలగించే దుష్కృత్యానికి తెగిస్తారు. పాఠ్య పుస్తకాల కాషాయీకరణ, చరిత్ర వక్రీకరణ రెండు దశల్లో జరుగుతోంది. నిజ చరిత్రకు మసిపూయడం, తగ్గించటం, తొలగించటం మొదటి దశ అయితే- తాము లబ్ధి పొందే అంశాలను పుస్తకాల పుటల్లోకి ఎక్కించటం రెండో దశ. భారతీయ జనతా పార్టీ ఏలుబడిలో 2014నుంచి ఈ రెండు ప్రయత్నాలూ పకడ్బందీగా జరుగుతున్నాయి. జాతీయ విద్య, పరిశోధనా మండలి (ఎన్‌సిఇఆ ర్‌టి) ఆధ్వర్యాన ప్రచురితమయ్యే పాఠ్య పుస్తకాల్లో ఈ తరహా మార్పులు ప్రతి ఏటా చోటు చేసుకుంటున్నా యి. తాజాగా కేంద్ర ప్రభుత్వ పథకాలను పాఠ్యాంశాల్లో చేర్చటం ద్వారా లబ్ది పొందాలని బిజెపి తలపెట్టింది. ఏడో తరగతి పాఠ్య పుస్తకాల్లో అవగాహన, అభ్యాసం పేరుతో కేంద్ర పథకాలను ఏకరువు పెట్టి, వాటి గురించి ప్రచారం చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పాఠా లనే కాదు, ఇతరత్రా విషయాలనూ తెలుసుకోవా లంటూ ఈ మార్పుల గురించి ఎన్‌సిఇఆర్‌టి అకడమిక్ కో ఆర్డినేటర్ కీర్తి కపూర్ పరిచయ వాక్యాలు రాశారు. మేకిన్ ఇండియా, డిజిటల్ భారత్, ఏక్ భారత్, గోశాల వంటి అంశాలపై మోడీ ప్రభుత్వ ఘనతలను ఏకరువు పెట్టారు. ఇతర విషయాలను తెలుసుకోవటమంటే విద్యార్థులను ప్రభుత్వ పథకాల ప్రచారానికి వినియోగించుకోవటమా? శాస్త్రీయ పరిశోధనలో నిలవని అభిప్రాయాలను, నమ్మకాలను పసివాళ్ల మీద రుద్దటమా? పాఠ్య పుస్తకాల్లో తనకు అనుకూలమైన మార్పులను చొప్పించే పనిని మోడీ ప్రభుత్వం చాలా కాలంగా చేస్తోంది. ఎప్పటికప్పుడు విద్యావేత్తలు, మేధావుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా వాటిని లక్ష్యపెట్టకుండా ముందుకెళుతోంది. ఉన్నతవిద్యా సంస్థల ముఖ్య స్థానాల్లో ఆరెస్సెస్ నేపథ్యమున్న వ్యక్తులను కూచోబెట్టి, పాఠ్య పుస్తకాలను కాషాయీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల్లో మత సామరస్యాన్ని బోధించే పాఠాలను ఒకటొక్కటిగా అటకెక్కించారు. భగత్‌సింగ్ భావాలనుబీ మత వివక్ష గురించి పూలే, అంబేద్కర్ చెప్పిన సంగతులను పాఠాల్లోంచి తొలగించారు. స్వాతంత్ర్య పోరాటంలో వీసమెత్తు పాత్ర లేని సావర్కర్ వంటి లొంగుబాటు నేతలను గొప్ప యోధులుగా చిత్రీకరించే బోధనలను బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. 3, 6 తరగతుల పాఠ్య పుస్తకాల నుంచి రాజ్యాంగ ప్రవేశికను తొలగించారు. పదో తరగతి సైన్సు పాఠ్యాంశాల్లోంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించి, తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. జీవుల పుట్టుక - వికాసాల గురించి ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి గొప్ప మూలమలుపు అయిన డార్విన్ సిద్ధాంతాన్ని మతవాదులు తిరస్కరించటం మామూలే! ఆ సిద్ధాంతం తమ మత విశ్వాసాల పేకమేడలను కూల్చి పడేస్తుం దని వాళ్ల భయం! "అసత్యమైన జీవ పరిణామ సిద్ధాంతాన్ని విద్యాలయా ల్లో బోధించకూడదు" అని సాక్షాత్తూ బిజెపి మంత్రి సత్యపాల్ సింగ్ వాక్రూచ్చిన తరువాతే ఆ పాఠం తొలగించటం గమనార్హం. 12వ తరగతి పొలిటికల్ సైన్సులో బాబ్రీ మసీదు అంశానికి సంబంధించిన పాఠాన్ని వాస్తవాలకు విరుద్ధంగా మార్చేశారు. బాబ్రీ మసీదు అన్న మాటను పూర్తిగా ఎత్తేసి, మూడు గోపురాల నిర్మాణంగా పేర్కొన్నారు. అది రామ జన్మభూమి అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్టుగా అసత్యాన్ని జోడించారు. సాంఘిక శాస్త్రం నుంచి రెండేళ్ల క్రితం జమ్మూ కాశ్మీర్ విలీన సందర్భాన్ని తొలగించారు. మన దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్ గురించి పాఠాన్ని పక్కన పడేశారు. ఏ వివక్ష, పక్షపాతం లేని పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యార్థుల్లో తప్పుడు భావాలు నాటే దిశగా పాఠ్య పుస్తకాల కూర్పు జరుగుతూ ఉంది. విద్యార్థుల నెత్తిన తమ పథకాల ప్రచారం మోపే కుయుక్తి కూడా ఇందులో భాగమే! ఏటా ఐదు కోట్ల మంది చదివే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల్లో అహేతుకం, అశాస్త్రీయం, అసత్యాలతో కూడిన పాఠాలను ప్రవేశపె డితే రేపటి పౌరులు ఎలా తయారవుతారు? ఇది ఆందోళన కలిగించే పరిణామం. దీనిని వ్యతిరేకించటం ఆలోచనాపరులందరి కర్తవ్యం.

# ఒపిఎస్ పునరుద్ధరణ కోసం పోరాడదాం




గత ఆగస్టులో కేంద్ర మంత్రి వర్గ సమావేశం ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూనిఫైడ్ ఫెన్షన్ స్కీం-యు.పి.ఎస్)ను అమలు చెయ్యాలని తీర్మానించింది. అప్పట్లోనే సిఐటియు ఇది 'మోసపూరిత పథకం' అని విస్పష్టంగా ప్రకటించింది. 2025 జనవరి 25వ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన యు.పి.ఎస్ గెజిట్ నోటిఫికేషన్‌ను పరిశీలిస్తే సిఐటియు నాడు చేసిన ప్రకటన అక్షర సత్యమని రుజువయ్యింది. తాజా గెజిట్ నోటిఫికేషన్‌లోని రెగ్యులేషన్లు చదివితే ఈ పథకం ఎంత మోసపూరితమైనదో అర్థమవుతుంది. ఈ పథకం పూర్తిగా 'స్వయం నిధుల'తో ఏర్పాటవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అంటే ప్రభుత్వం ఈ పథకానికి ఎలాంటి నిధులు కేటాయించదని స్పష్టం అవుతుంది. ఇంకా వివరంగా చెప్పుకోవాలంటే రిటైరయిన ఉద్యోగులకుగానీ, వారి కుటుంబాలకుగానీ సంప్రదాయ రూపంలో పెన్షన్ చెల్లించరు. ఆ యా ఉద్యోగులు ఈ పథకం కింద దాచుకున్న వ్యక్తిగత జమల మొత్తాన్నే నెలసరి పెన్షన్‌గా విభజించి చెల్లిస్తారు.

నేషనల్ పెన్షన్ స్కీం కింద ఉద్యోగులు తమ మూల వేతనం ప్లస్ కరువు భత్యం మీద 10 శాతం మొత్తాన్ని చెల్లిస్తే ప్రభుత్వం తన వాటాకి 14 శాతం మొత్తాన్ని చెల్లిస్తుంది. ఇలా నెల నెలా 24 శాతం మొత్తంగా చేసిన జమలు, మార్కెట్లో మదుపు చేసిన మూలంగా పెరిగిన మొత్తం ఏదన్నా ఉంటే ఈ రెండు మొత్తాలే ఈ ఉద్యోగికి ఉన్న సంపద. రిటైర్మెంట్ నాటికి ఇందులో 60 శాతం సొమ్మును ఉద్యోగి వెనక్కి తీసుకోవచ్చు. మిగిలిన 40 శాతాన్ని 'యాన్యుటి పథకాల్లో' మదుపు చేసి నెలకు ఇంత మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లిస్తారు. దీని మీద కరువు భత్యం చెల్లింపులు ఉండవు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌లో ఉన్నట్లు 1/3వ వంతు పెన్షన్ అమ్ముకుని ఏక మొత్తం స్వీకరించడానికి ఉండదు. అలాగే 80 ఏళ్ల వయసు తర్వాత అదనపు పెన్షన్ చెల్లించే అవకాశమూ లేదు. పే కమిషన్ అనంతరం పెన్షన్‌ని 'రివైజ్' చేసేదీ ఉండదు. ఒకవేళ పెన్షనర్ మరణిస్తే అతని/ఆమె కుటుంబానికి యాన్యుటీల రూపంలో బిగబట్టిన 40 శాతం మొత్తాన్ని తిరిగి చెల్లించేసి చేతులు దులిపేసుకుంటారు. ఏ రకంగా చూసినా నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పిఎస్) పాత పెన్షన్ పథకంతో పోలిస్తే నష్టదాయక మైనదే. మోడీ ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారం ద్వారా ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్)లో ఉద్యోగి వాటా అదే 10 శాతంగా ఉంటుంది. కానీ యాజమాన్యం వాటా 14 నుండి 10 శాతానికి తగ్గించారు. ఈ 20 శాతం మొత్తాన్ని అసలు మొత్తం హారతి కర్పూరంలా హరించుకుపోయినా ఎవరూ బాధ్యత వహించని రీతిలో మార్కెట్‌లో మదుపు చేస్తారుఈ పెట్టుబడి మీద లాభం వస్తే ఉద్యోగి నిధికి జమ చేస్తారు. ఈ పెన్షన్ నిధులను పి.ఎఫ్.ఆర్.డి.ఎ సూచించిన ఏవైనా మూడు క్యాటగిరీలలో ఉద్యోగి ఇచ్చిన అభ్యర్థన మేరకు జత చేస్తారు. ఉద్యోగి తన సర్వీసు మొత్తంలో మూడు సార్లు ప్రతి దఫా 20 శాతం మొత్తానికి మించకుండా స్వంతఅవసరాల కోసం 'విత్ డ్రా' చేసుకోవచ్చు. ఈ ఏకీకృత పెన్షన్ పథకానికి ప్రభుత్వం తన వాటాగా 8.5 శాతం నిధులు చెల్లిస్తుంది. ఇది కార్పస్ నిధిగా ఉంటుంది. ఇందులో కొంత మొత్తాన్ని పి.ఎఫ్. ఆర్.డి.ఎ కొత్తగా సూచించిన 'బెంచ్ మార్క్ కార్పస్ ఫండ్'కి జమ చెయ్యాలి. పి.ఎఫ్.ఆర్.డి.ఎ ఈ కార్పస్ కింద నిధులు సేకరించడానికి వేసిన లెక్కలన్నీ ఏకపక్షంగా, ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. అరవయ్యేళ్ళ తరువాత రిటైరయిన ఉద్యోగులకు నిర్దేశిత మొత్తాలు పెన్షన్‌గా చెల్లిస్తారు. అదే పాత పెన్షన్ పథకంలో అయితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులురిటైరయ్యే నాటికి పదేళ్ళ సర్వీసు పూర్తి చేసినా లేక ఇరవయ్యేళ్ళ సర్వీసు పూర్తి చేసి వలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నా చివరి నెల జీతంలో 50 శాతం మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లిస్తారు. అదే మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏకీకృత పెన్షన్ పథకంలో పాతికేళ్ళ పాటు సర్వీసు చేస్తేగానీ చివరి 12 నెలల జీతం సగటులో 50 శాతం మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లించరు. పాతికేళ్ళ పాటు సర్వీసు చేసినంత మాత్రాన ఆటోమేటిగ్గా 50 శాతం మొత్తం పెన్షన్‌గా వస్తుందనే గ్యారంటీ లేదు. ఆ రకంగా 50 శాతం పెన్షన్ రావాలంటే పాతికేళ్ళ సర్వీసు పూర్తి చెయ్యడంతో పాటు రిటైరయిన ఉద్యోగి ఖాతాలో నిల్వ ఉన్న నిధి పి.ఎఫ్.ఆర్.డి.ఎ నిర్దేశించిన 'బెంచ్ మార్క్ కార్పస్' మొత్తానికి సమానంగా ఉండాలి. ఒకవేళ ఉద్యోగి నిల్వ ఖాతా ఈ బెంచ్ మార్క్ కార్పస్‌కు ఎంత తక్కువ అయితే అంత మొత్తాన్ని ఉద్యోగి చెల్లిస్తేనే పెన్షన్ చెల్లిస్తారు.

దానికి తోడు సదరు ఉద్యోగి తన వ్యక్తిగత కార్పస్' నుండి నిధులన్నీ 'పూల్ కార్పస్' లోకి బదిలీ చెయ్యడానికి అంగీకరించాలి. ఒకసారి ఉద్యోగి వ్యక్తిగత కార్పస్ నుండి నిధులు 'పూల్ కార్పస్' లోకి మళ్ళితే ఆ నిధులు సదరు ఉద్యోగికి గానీ లేదా ఉద్యోగి మరణానంతరం నామినీకి గానీ చెల్లించరు. అంటే పాతికేళ్ళ పాటు ఉద్యోగి రూపాయి రూపాయిగా కూడబెట్టుకున్న నిధులను 'పూల్ కార్పస్' పేరిట స్వాహా చేసేస్తారు. ఇంతకన్నా దుర్మార్గం వేరొకటి ఉంటుందా?

ఒకవేళ ఉద్యోగి వ్యక్తిగత కార్పస్‌లో మొత్తం బెంచ్‌మార్క్ కార్పస్‌లో 80 శాతంగా ఉంటే సదరు ఉద్యోగికి అందులో 50 శాతం అంటే 80లో సగం 40 శాతమే పెన్షన్ లభిస్తుంది. ఉద్యోగి వ్యక్తిగత కార్పస్‌లో హెచ్చుతగ్గులకు కారణం ఆ నిధులను మార్కెట్‌లో పెట్టుబడులుగా పెట్టడమే కదా. నష్టాలు వస్తే ఆ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి కదా. కానీ ప్రభుత్వాలు ఏ మాత్రమూ బాధ్యత వహించడానికి సిద్ధంగా లేదు. అదేంటి కనీస పెన్షన్ రూ.పదివేలు గ్యారెంటీగా చెల్లిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించిందిగా అనేగా మీ సందేహం. దానికీ ఒక తిక్క లెక్క ఉంది. ఏ రిటైరైన ఉద్యోగి వ్యక్తిగత కార్పస్ నిధి బెంచ్ మార్క్ కార్పస్ నిధికి సమానంగా ఉన్నదో అలాంటి ఉద్యోగులు తమ వ్యక్తిగత కార్పస్ ఖాతాలో వున్న మొత్తాన్ని పూల్ కార్పస్‌కి బదిలీ చేయడానికి అంగీకరిస్తేనే కనీస నెలసరి పెన్షన్ రూ.పది వేలు చెల్లిస్తారు. కానీ సదరు ఉద్యోగి వ్యక్తిగత కార్పస్ నుంచి పూల్ కార్పస్‌కి బదిలీ అయిన నిధుల మొత్తంలో నయా పైసా కూడా సదరు ఉద్యోగికి గానీ, తన మరణానంతరం నామినీకి గానీ చెల్లించరు. అదీ కనీస పెన్షన్ రూ.పది వేలు పథకంలోని మతలబు.

ఏకీకృత పెన్షన్ పథకంలో ఉద్యోగి తన భవిష్యత్ నిధి మొత్తం నుండి సర్వీసు మొత్తంలో మూడు సార్లు, ఒక్కోసారి 20 శాతానికి మించకుండా సొంత అవసరాల కోసం విత్‌డ్రా చేసుకోవచ్చన్న వెసులుబాటు ఉన్నది కదా. అలా ఉద్యోగి ఎవరన్నా మూడుసార్లుగా 20 శాతం చొప్పున మొత్తం 60 శాతం నిధిని వెనక్కి తీసుకుంటే మిగిలిన మొత్తంలో 40 శాతాన్నే పెన్షన్‌గా చెల్లిస్తారు. ఇలాంటి సందర్భాల్లో కనీస పెన్షన్ రూ.పది వేలు చెల్లించాలి అనే నిబంధన వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేస్తున్నది. ఇంకా నిర్ధారిత పాతికేళ్ళ కన్నా సర్వీసు తక్కువగా ఉంటే పైన పేర్కొన్న షరతులు అన్నీ సంపూర్ణంగా నెరవేర్చబడి ఉంటే ఆ ఉద్యోగికి దామాషా రేటున పెన్షన్ వస్తుంది. ఇన్ని లొసుగులున్న మూలానే మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ పథకాన్ని సిఐటియు వ్యతిరేకిస్తున్నది. ఈ పథకంలోని మరికొన్ని వివరాలను కూడా పరిశీలిద్దాం. రిటైరయ్యే నాటికి కనీసం పదేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉంటే గానీ పెన్షన్ చెల్లింపులకు అర్హత ఉండదు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా వలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నవారికి కనీస సర్వీసుతో నిమిత్తం లేకుండా పెన్షన్ చెల్లిస్తారు. ఈ రెండు కేసులలో ఉద్యోగికి అర్హమైన పెన్షన్‌లో 60 శాతం మాత్రమే చెల్లిస్తారు. కనీస పెన్షన్ రూ.పది వేలు చెల్లింపు క్లాజు ఇక్కడ కూడా వర్తించదు.

ఏకీకృత పెన్షన్ పథకంలో ఉన్న ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ (విఆర్‌ఎస్) చెయ్యాలన్నా పాతికేళ్ళ కనీస సర్వీసు ఉండాలి. అదే పాత పెన్షన్ పథకం (ఒపిఎస్)లో అయితే 20 ఏళ్లు సర్వీసు పూర్తి చేసిన ఏ ఉద్యోగికి అయినా విఆర్‌ఎస్ తీసుకునే హక్కు వుంది. యుపిఎస్ స్కీంలో పాతికేళ్ళ సర్వీసు పూర్తయ్యి విఆర్‌ఎస్ తీసుకున్నవారికి అరవయ్యేళ్ల వయసు దాటిన తర్వాతే పెన్షన్ చెల్లిస్తారు.

ఏకీకృత పెన్షన్ పథకంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం డిఎ/డిఆర్ ప్రకటించినప్పుడల్లా పెన్షన్ మీద డిఆర్ వస్తుందని కొందరు పొరబాటుగా భావిస్తున్నారు. 2025 జనవరి ఒకటో తేదీ నాటికి డిఎ/డిఆర్, మూల వేతనం/పెన్షన్ మీద 55 శాతానికి చేరుకుంది. అయినా ఈ పెరుగుదల యుపిఎస్ ఉద్యోగులకు వర్తించదు.

ఏకీకృత పెన్షన్ పథకంలో ఫ్యామిలీ పెన్షన్ చెల్లిస్తారా లేదా? నేషనల్ పెన్షన్ స్కీంలో మాదిరి 'ఇన్‌వాలిడ్ పెన్షన్' చెల్లింపులు ఉంటాయా లేవా? అనే అంశంపై స్పష్టత లేదు. అయితే ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో 11వ పేరా ఇలా పేర్కొంటుంది. "ఏ ఉద్యోగి అయినా ఈనోటిఫికేషన్ ద్వారా ప్రకటించిన ఏకీకృత పెన్షన్ పథకంలో చేరితే ఇందులో పేర్కొన్న సదుపాయాలు మినహా తదనంతర కాలంలో ఇతరత్రా రాయితీలు కానీ, మార్పులుగానీ, ఆర్థిక ప్రయోజనాలు గానీ, తదనంతర కాలంలో రిటైర్ అయ్యే ఉద్యోగులకు అందే పెన్షన్‌తో సమాన చెల్లింపులు చెయ్యమని అడగడానికి గానీ, ఒకసారి ఈ పథకంలో చేరాక వేరే స్కీంలోకి మారడానికి గానీ అవకాశం ఉండదు. సదరు క్లాజు ఏకపక్షంగా ఉండడమే కాదు. ఉద్యోగుల హక్కులను కూడా నియంత్రిస్తుంది. ఈ కొత్త పథకంలో చేరిన ఉద్యోగులకు ప్రతి ఆరు నెలల సర్వీసుకు మూలవేతనం ప్లస్ డిఎ లో 10 శాతం చొప్పున లెక్కగట్టి చివర్లో ఏకమొత్తంగా చెల్లిస్తామని చెబుతున్నారు.

ఈ లెక్కన చూసినా పాతికేళ్ళ సర్వీసు పూర్తి చేసి రిటైరయిన ఉద్యోగులకు 5 నెలల జీతం ఏకమొత్తంగా చెల్లిస్తారన్న మాట. ఇది చేపకు ఎర వెయ్యడం వంటిది మినహా వేరొకటి కాదు. ఏకీకృత పెన్షన్ పథకంలో ఉన్న లొసుగులను కప్పిపెట్టి ఉద్యోగులను ఈ పథకం వైపునకు మళ్లేలా చేయడానికి మోడీ ప్రభుత్వం వేసిన మోసపూరిత ఎత్తుగడ తప్ప మరొకటి కాదు ఇది.

ఉద్యోగుల ముందున్న ఆప్షన్లు: ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నాటికి సర్వీసులో ఉన్న ఉద్యోగులు యుపిఎస్ పథకంలో చేరదల్చుకుంటే ఫారం ఎ-2 ఇవ్వాలి. ఈ పథకంలో చేరదలచుకున్నవారు నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్‌పిఎస్)లో కొనసాగుతున్నట్లే 2025 ఏప్రిల్ ఒకటో తేదీ తర్వాత ఉద్యోగంలో చేరేవారు ఎన్‌పిఎస్ యుపిఎస్‌లలో ఏదో ఒక స్కీమ్ ఎంచుకోవాలి.- ఆలిండియా డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ యుపిఎస్ పథకంలో చేరకూడదని నిర్ణయించుకున్నది. యుపిఎస్, ఎన్‌పిఎస్‌లు రెండింటినీ వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించాలని ఆ సంఘం నిర్ణయించుకుంది. అన్ని రంగాల్లోని యూనియన్‌లకు ఇది మార్గ నిర్దేశంగా పరిగణించాలి.

రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే పథకాన్ని ఆ యా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసుకోవచ్చని మోడీ ప్రభుత్వం నిర్దేశించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల లక్షల కోట్ల రూపాయల భవిష్య నిధిని స్టాక్ మార్కెట్‌కి మళ్ళించాలనే దురుద్దేశం తప్ప మోడీ ప్రభుత్వానికి ఉద్యోగులను ఉద్ధరించాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. కోటి మందికి పైగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ మోసకారి పెన్షన్ విధానానికి వ్యతిరేకంగానూ, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఏకోన్ముఖంగా పోరాటానికి సిద్ధం కావాలి. ఫైనాన్షియల్ రంగంలోని బ్యాంకు, ఇన్సూరెన్స్ ఉద్యోగులు, అధికారులు కూడా ఈ పోరాటంలోకి కలిసి రావాలి. ఉద్యోగ విరమణానంతరం గౌరవప్రదంగా జీవించే హక్కు కోసం ఉద్యోగ కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన తరుణమిది.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మంథని,తెలంగాణ దిశ:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో మంథని మండలం ఎక్లాస్ పూర్, గంగాపురిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించగా, ఖానాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, శ్రీపాద కాలనీలో డైరెక్టర్ దాసరి లక్ష్మీ, అంగులూర్ కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. సన్నచిన్నకారు రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా, సన్న వడ్లకు రూ.500బోనస్ అందిస్తుందని అన్నారు.అంతేగాకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందరు సమన్వయంతో పనిచేసి ధాన్యాన్ని తూకం వేయించి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అలాగే వెనువెంటనే ట్యాబ్ లో ధాన్యం వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. గత సీజన్ లో మాదిరిగానే ఈ సీజన్ లో కూడా సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో క్వింటాల్ కు 2 నుంచి 4కిలోల తరుగు తీసేవారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క గింజ కటింగ్ లేకుండా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు.అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, ఆకులరాజబాబు, కొత్త శ్రీనివాస్, దేవళ్ళ విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, మూల పురుషోత్తం రెడ్డి, అజీంఖాన్, కుడుదుల వెంకన్న, గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్, బూడిది శంకర్, ఊట్ల అనిల్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి,ఆర్ల నారాయణ, దొరగొర్ల శ్రీనివాస్, సేమంతుల ఓదెలు, బాస అశోక్, పుట్ట శంకరయ్య, పెంటరి రాజు, ఎరుకల రమేష్, నామని సుగుణ, లైసెట్టి రాజు, ఎరుకల ప్రవీణ్, సాదుల శ్రీకాంత్, కొట్టె రమేష్, సహకార శాఖ మానిటరింగ్ అధికారి పి. సురేందర్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.661 కోట్లు నష్టపోయిన ఉపాధి కార్మికులు..?

**రాష్ట్రంలో 100 రోజులు కూడా దొరకని పని..!**

**వేతనమూ 14 శాతం తక్కువ..?**

**'లిబ్‌టెక్ ఇండియా' సర్వేలో వెల్లడి..!**



**అమరావతి,తెలంగాణ దిశ:** గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు పని కల్పించి వారిని ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం అమలులో రాష్ట్రం వెనకబడింది. కార్మికుల సంఖ్య పెరిగినా ఉపాధి లేకపోవడంతో నిర్దేశించిన వేతనాన్నీ కార్మికులు పొందలేకపోయారు. లిబ్‌టెక్ ఇండియా సంస్థ 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకూ ఉపాధి హామీపై నిర్వహించిన సర్వే ఈ విషయం తేల్చింది. ప్రభుత్వ నివేదికల ఆధారంగానే తాము ఈ రిపోర్టు తయారు చేసినట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో 27 జిల్లాలకుగానూ 17 జిల్లాల్లో ఉపాధి పని తగ్గి, ప్రతి కుటుంబం సగటున 6 శాతం(54.98 నుండి 51.62) పనిదినాలను కోల్పోయింది. దేశ వ్యాప్తంగా ఈ తగ్గుదల 3.6 శాతంగా ఉంది. బయట ఉపాధి దొరక్క పనికోసం నమోదు చేసుకుంటున్న కుటుంబా లు 3.1 శాతం పెరిగాయి. పని పొందిన కుటుంబాలు 0.8 శాతం మాత్రమే నమోదయ్యాయి. ఉపాధి పథకం కింద జాతీయస్థాయిలో ఏడుశాతం పనిదినాలు తగ్గితే ఎపిలో 5.2 శాతంగా ఉంది. 100 రోజులు పనిపొందిన కుటుంబాల సంఖ్య 14.8 శాతం నుండి 10.9 శాతంకు పడిపోయింది. జాతీయ స్థాయి సగటుతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. విజయనగరం జిల్లాల్లో అత్యధికంగా 17.8 శాతం, శ్రీసత్యసాయి జిల్లాలో 18.2 శాతానికి పనిదినాలు తగ్గాయి. వెను కబడిన ప్రాంతాల్లోనూ ఉపాధి కల్పించలేని పరిస్థితి నెలకొంది. ఉపా ధిపనుల్లో ఖర్చులకు సంబంధించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి త్వశాఖ ఆదేశాలు ఇచ్చిన తరువాత ఈ తరుగుదల మరింత పెరిగిందని నివేదికలో పేర్కొన్నారు. 2023తో పోల్చితే 2024 ఏప్రిల్‌లో 52.3 శాతం ఎక్కువ పనిదినాలు నమోదయ్యాయి. జులై 2023తో పోల్చితే 56.4 శాతం తగ్గాయి. సెప్టెంబరు, ఫిబ్రవరి మధ్య సభ్యత్వ నమోదులో పెరుగుదల కనిపించినా ఉపాధి పెరుగుదల లేదు. చట్టం ప్రకారం ప్రకటించిన వేతనంతో పోలిస్తే ఎపిలోకార్మికులు 14 శాతం తక్కువ(గత ఏడాది9.7 శాతం) వేతనం పొందారు. దీనివల్ల వారు పొందాల్సిన వేతనం రూ.661 కోట్లు నష్టపోయారు. ఒక్కో ఇంటికి వచ్చే ఆదాయం రూ.294 తగ్గింది. ఉపాధి కల్పన లెక్కల ప్రకారం రూ.13,484 పొందాల్సిన కుటుంబాలు రూ.13,198 మాత్రమే పొందాయి. రూ.1531 పెరిగి ఆదాయం రూ.14,721 పొందేవారు. 2021 %-% 2022 తరువాత జాబ్‌కార్డుల్లో సభ్యుల సంఖ్య 1.95 లక్షల నుండి 2.72 లక్షలకు పెరిగినా పథకం అమలు చేయడంలోనూ, కార్మికులకు ఉపాధి కల్పించడంలోనూ ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపించింది.

## మామిడి బొప్పాయి సలాడ్



కావలసిన పదార్థాలు సన్నగా తరిగిన మామిడి పండు, బొప్పాయి పండు ముక్కలు : ఒక కప్పు చొప్పున, పచ్చిమిర్చి రెండు, కొత్తిమీర తురుము : ఒక టీస్పూన్, వేయించిన పల్లీలు : పావు కప్పు, ఉప్పు : తగినంత, ఆలివ్ ఆయిల్ : రెండు టీస్పూన్లు, మిరియాల పొడి : పావు టీస్పూన్, వెల్లుల్లి రెబ్బలు : నాలుగు, తెల్ల నువ్వులు : రెండు టీస్పూన్లు. తయారీ విధానం ఒక గిన్నెలో మామిడి, బొప్పాయి ముక్కల్ని వేసి, చిన్నగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, వేయించిన పల్లీలు, తగినంత ఉప్పు, ఆలివ్ ఆయిల్, మిరియాల పొడి, తురిమిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి. చివరిగా నువ్వులు వేసి మరోసారి కలుపుకొంటేనోరూరించే మామిడి బొప్పాయి సలాడ్ సిద్ధం.

## ఇక రైళ్లలోనూ ఏటీఎం సేవలు!

ముంబై. : నడిచే రైలు బండిలో నగదు అవసరమైతే ఎలా? అని చింతిస్తున్నారా? ఇప్పుడు ఆ బాధ అవసరం లేదు. భారతీయ రైల్వే ప్రయాణికుల కోసం రైళ్లలో ఏటీఎం సేవలను ప్రారంభించింది. దేశంలోనే తొలిసారిగా ముంబై- మన్మాడ్ పంచవటి ఎక్స్ ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఏటీఎంను ఏర్పాటుచేశారు. భుసావల్ రైల్వే డివిజన్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర సంయుక్త సహకారంతో దీనిని ఏర్పాటు చేశారు.

ఏటీఎం చక్కగా పనిచేసిందని రైల్వే అధికారులు తెలిపారు. నగదు ఉపసంహరణకే కాక, చెక్‌బుక్‌కు ఆర్డర్ ఇవ్వడానికి, ఖాతా స్టేట్‌మెంట్‌లు తీసుకోవడానికి కూడా ఈ ఏటీఎంను వినియోగించుకోవచ్చు. ఏసీ కోచ్‌తోపాటు మిగిలిన అన్ని కోచ్‌లవారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు.




## ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ చెప్పిన పూజా

ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత తెలుగులో అంతగా అవకాశాలని అందిపుచ్చుకోలేకపోయింది. దాదాపు స్టార్ హీరోలందరితో కలిసి నటించిన పూజా హెగ్డేకి ఇటీవలి కాలంలో టాలీవుడ్ ఆఫర్స్ లేవు. పూజా తెలుగులో సినిమా చేయక మూడేళ్లు అవుతుంది. పూజా హెగ్డేకి డీజే దువ్వాడ జగన్నాథం సినిమా మంచి గుర్తింపు తీసుకు రాగా, ఆతర్వాత అల వైకుంఠపురములో అద్భుతంగా నటించి బుట్టబొమ్మగా అందరి మ



నసులలో నిలిచింది. పూజానటి ంచిన అరవిందసమేత వీరరాఘవ, మహర్షి లాంటి చిత్రాలు హిట్స్ కా వడంతోపూజా టాలీవుడ్‌టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా మారింది. అయితే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తర్వాత పూజా హెగ్డేకి ఒక్క హిట్ రాలేదు. రాధేశ్యామ్, ఆచార్య నిరాశ పరచగా డబ్బింగ్ మూవీ బీస్‌తో పాటు హిందీ సినిమాలు సర్కస్, కిసీకా భాయ్ కిసీకా జాన్, దేవా సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో ఇప్పుడు విజయ్‌తో జన నాయగన్–చిత్రంలో నటిస్తుంది. కాంచన 4లోనూ నటిస్తుంది. మరోవైపు కూలీలో స్పెషల్ సాంగ్ చేసింది.అలాగే ఓహిందీ మూవీలో కూడా నటిస్తుంది. ఇప్పుడు పూజా చేతిలో చాలానే సినిమాలు ఉన్నాయి. పూజా హెగ్డేకి టాలీవుడ్‌లో ఎప్పుడు సినిమా చేయబోతున్నారన్న ప్రశ్న ఎదురైంది. దానికి సమాధానంగా అల వైకుంఠపురములో సినిమాలో చెప్పినట్లుగా నేను గ్యాప్ తీసుకోలేదు.. వచ్చింది. నేను ఏదైనా డిఫరెంట్ గా,కొత్తగా చేయాలని అనుకుంటున్నా. చాలా కథలు విన్నాను కానీ.. ఇప్పటివరకూ నాకు ఏదీ అంతగా కనెక్ట్ కాలేదు. ఈసారి నేను చేసే సినిమా తప్పకుండా బాగుండాలని,వైవిధ్యంగాఉండాలని అనుకుంటున్నాను అని పేర్కొంది. అయితే త్వరలో పూజా ప్రేమ కథా చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించనుంది. తెలుగు ప్రేక్షకులు తనను ఎంతో ఆదరించారని, హైదరాబాద్ ని సొంత ఇల్లులా ఫీలవుతానని కూడా చెప్పుకొచ్చింది. మూడేళ్ల తర్వాత పూజా తెలుగు ప్రేక్షకులని పలకరించనుందని తెలిసి ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు.

# మంచి నిర్ణయమే - నిధి అగర్వాల్



'ఈ ఏడాది నాకు తిరిగి పుంజుకున్న సంవత్సరంలా అనిపిస్తుంది. ఎందుకంటే 'హరి హర వీరమల్లు' సినిమా కోసం ఐదేళ్లుగా ఎదురుచూస్తున్నా. దానికి సీక్వెల్ ఉండటం నాకుకలిసొచ్చిన విషయం. ఈ సినిమా ఐదేళ్లుగా నిర్మాణంలో ఉంది.అందువల్ల కొత్త ప్రాజెక్టులపై నేను సంతకం చేయలేకపోయా. అయితే నేను సరైన నిర్ణయం తీసుకున్నానా?లేదాఅనేది ఆలోచించిన రోజులు ఉన్నాయి. సినిమా ఆలస్యమైనందున ప్రేక్షకులు నన్ను మరచి పోతారనే భయాన్ని కొందరు ప్రసారం చేశారు. అయినా నేను నా వరకూ సినిమా పూర్తయ్యే వరకూ ఎలాంటి రూమర్స్ గురించి పట్టించుకోకుండా పనిచేస్తున్నా. చిన్నప్పుడు నటి కావాలని కోరుకున్నా. ఇప్పుడు గుర్తింపు వచ్చింది.

పెద్ద సినిమాల్లో అవకాశాలు రావటం బోనస్‌గా భావిస్తున్నా' అని కథానాయిక నిధి అగర్వాల్ అన్నారు. పవన్‌కళ్యాణ్ కథా నాయకుడిగా, నిధి అగర్వాల్ కథానాయికగా తెరకెక్కుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతోంది.

## స్పిరిట్ కోసం కసరత్తులు



ప్రభాస్–సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న 'స్పిరిట్' చిత్రంఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తు న్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' 'ఫౌజీ' చిత్రాలను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఆ తర్వాతే 'స్పిరిట్' సెట్స్‌పైకి వెళ్లనుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ గురించి సోషల్‌మీడియాలో ఓవార్త బాగా ప్రచారమవుతున్నది. నాలుగు నెలల పాటు అక్కడక్కడా చిన్న విరామా లతో షూటింగ్ జరుగనుందని, ప్రభాస్ 90రోజుల డేట్స్‌ను కేటాయిం చారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. గతంలో చూడని విధంగా ఫిట్‌గా కనిపించాలనే సంకల్పంతో ప్రభాస్ ఫిజికల్ వర్కవుట్స్ మీదప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట. నిజాయితీ, ధిక్కార స్వభావం కలిగిన అగ్రెసివ్ పోలీసాఫీసర్‌గా ప్రభాస్ పాత్ర అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని చెబుతున్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సైతం 'స్పిరిట్' గురించి ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సినిమా షూటింగ్ కోసం మెక్సికోలోని కొన్ని ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పవన్ చిత్రంలో శింబు పాట!



తమిళ హీరో శింబుకి పాటలు పాడటంలో కూడా చక్కటి ప్రావీణ్యం ఉన్న విషయం తెలిసిందే. తమిళ, తెలుగు భాషల్లో ఆయన ఇప్పటికే తనదైన గాత్రంతో సంగీత ప్రియుల్ని ఆకట్టుకున్నారు. తాజాగా ఆయన పవన్‌కల్యాణ్ 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) చిత్రంలో ఓ పాటను ఆలపించారు. ఈ విషయాన్ని చిత్ర సంగీత దర్శకుడు తమన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'ఓజీ' చిత్రంలో శింబు పాట పాడను న్నారని గతంలోనే వార్తలొచ్చాయి. తాజాగా తమన్ ప్రకటనతో అది నిజమని రుజువైంది. 'ఫైర్ స్ట్రామ్' పేరుతో కంపోజ్ చేసిన ఈ పాటకు శింబు వాయిస్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. 'ఓజీ' సినిమా షూటింగ్ పునఃప్రారంభమైన తర్వాత ఈ పాటను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్, ఇమ్రాన్ హాష్మీ, అర్జున్‌దాస్, ప్రకాష్‌రాజ్ తదితరులు ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. ఇంకా కొంతభాగం చిత్రీకరణ మిగిలి వుంది. రాజకీయ కార్యకలాపాలకు కాస్త విరామం ప్రకటించి త్వరలో ఈ సినిమా షూట్‌లో పవన్‌కల్యాణ్ జాయిన్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది.

# పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే..!

టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరి సేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి మరో కథానాయిక పేరు వినిపిస్తుంది.ఈ మూవీలో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే రాధికా విజయ్‌కి జోడిగా నటిస్తుందా లేదా విలన్ పాత్రలో నటిస్తుందా తెలియాల్సి ఉంది. దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం. 2012లో ధోని చిత్రంతో తమిళంలోకి అడుగుపెట్టిన రాధికా ఆప్టే ఆ తర్వాత కబాలి, బాలకృష్ణ లెజెండ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.







## పంటలు అమ్మటానికి వీధుల వెంట..!

ఒకప్పుడు పొలం వద్దే పంటను అమ్ముకున్న రైతులు ఇప్పుడుఊళ్లు పట్టుకు తిరుగుతున్నారు. అప్పట్లో ఒకటి రెండు పంటలకు పరిమితమైన వీధి విక్రయాలు క్రమంగా ఇతర పంటలకూ విస్తరించాయి. గతంలోనూ కొంతమంది రైతులు ఇతర గ్రామాలకు వెళ్లి గెనిసగెడ్డలు, వేరుశనగ, టమోటా ఇతర పంట ఉత్పత్తులను నేరుగా అమ్ముకునే పద్ధతి ఉన్నా ఈ కాలంలో మరింతగా పెరిగింది. బత్తాయిలు, జామకాయలు, పుచ్చకాయలు, డ్రాగన్ ఫ్రూట్, మొక్కజొన్నలను ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో తెచ్చి అమ్ముకుంటున్నారు. ఇన్ని తిప్పలూ ఎందుకంటే వ్యాపారులకు అమ్ముకుంటే నష్టాలు వస్తాయనే భయంతోనని చెబుతున్నారు. పంటను మార్కెట్లో అమ్ముకుని డబ్బుతో ఇంటికెళ్లాల్సిన రైతు వీధి వీధికీ వెళ్లి తన పంటను వీధి విక్రేతలాగా అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చింది. బహిరంగ మార్కెట్లో ధరల్లేకపోవటంతో జిల్లాలు దాటి ఊరూరా తిరగాల్సిన దైన్యం నెలకొంది. మాచర్ల పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముతున్న వారిని విలేకర్లు ప్రశ్నించగా తాము రైతులమని చెబుతూ తమ గోడును వెల్లబోసుకున్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి సమీపంలోని బల్లెకురవ మండలం వల్లాపల్లి గ్రామానికి చెందిన చిన్నకారురైతు సోరల యోహాన్ తాను పండించిన చిలకడదుంప (గెనిసగెడ్డలు)లకు మద్దతు ధర లభించకపోవటంతో ఎద్దుల బండిపై మాచర్ల చుట్టు పక్కల గ్రామాల్లో తిరిగి అమ్ముకుంటున్నాడు. యోహాన్ మాట్లాడుతూ తాను పండించిన చిలకడదుంపలతో బాటు ఇతర రైతుల వద్ద కొంత సరుకును కొనుగోలుచేసి, తనతోపాటు ఎనిమిది మంది రైతులను కలుపుకొని ఈ ప్రాంతానికి వచ్చి, ఊరూర తిరుగుతూ అమ్ముకుంటున్నట్లు తెలిపారు. సరుకు మొత్తం ఒకేసారి తెచ్చుకొని ఈ ప్రాంతంలో నిలువ చేసుకొనేందుకు వెసులుబాటు లేకపోవటంతో సరుకు అయిపోయినప్పుడుల్లా తమ ప్రాంతం నుండి మినీ లారీ ద్వారా తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. ఇలా రెండు, మూడు నెలల పాటు అమ్ముకుంటుఆమని చెప్పారు. సరుకు నిల్వచేసుకోవటానికి, అమ్ముకోవటానికి రైతుబజార్లుంటే తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పాడు. తాము ఎద్దుల బండితో ప్రధాన రహదారి పక్కన వున్న గ్రామాలు, పట్టణాలతో తిరుగుతూ అమ్ముకుంటామని, అన్నా క్యాంటీన్స్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు తింటున్నామన్నారు.

# చెరకు రైతుకు చేదు అనుభవం..!



***గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో రెండు సంవత్సరాల క్రితం వరకు దాదాపు 30వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పండిన 5.50 లక్షల టన్నుల చెరకును పంచదార ఉత్పత్తికి తరలించే పరిస్థితి వుండేది. అలాంటిది నేడు 1లక్ష టన్నులకు రైతాంగం దిగిపోయా రంటే ప్రభుత్వాలు ఎంత దుర్మార్గంగా వ్యవహరించాయో అర్ధమౌతోంది.గోవాడ సహకార చక్కెర ఫ్యాక్టరీ గత 6 దశాబ్దాలుగా నడుస్తుండడం, మిషనరీ పాతది కావడంతో దిగుబడి తగ్గడం, ఆధునీకరణకు నిధులు లేక పంచదారకు మార్కెట్ సౌకర్యం కల్పించకపోవడం, గత పాలక వర్గాల అవినీతికి పాల్పడడంతో నేడు అత్యంత దయనీయ స్థితిలో ఈ ఫ్యాక్టరీ నడుస్తోంది. 2025 జనవరి 20వ తేదీన చెరకు క్రషింగ్ ప్రారంభించినా నిధుల లేమితో యంత్రాలను సరిగా శుద్ధి చేయకపోవడంతో ప్రారంభం నుండి ఇప్పటికి 40 సార్లు చెరకు గానుగాట ఆగిపోయి రైతులు, కార్మికులకు అగ్నిపరీక్ష పెట్టింది. దీంతో ఫ్యాక్టరీకి చెరకు తీసుకువచ్చిన రైతాంగం విసిగి, వేసారి భారీ ఆందోళన నిర్వహించి ప్రభుత్వానికి, అధికారులకు పెద్ద హెచ్చరిక ఇచ్చారు. రాష్ట్రంలో మిగిలిన ఏకైక సహకార గోవాడ షుగర్ ఫ్యాక్టరీ దయనీయ పరిస్థితి, అక్కడ రైతాంగం పడుతున్న ఇబ్బందులను గమనించి సిపిఎం రక్షణ యాత్రలో భాగంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఇటీవల గోవాడ చక్కెర ఫ్యాక్టరీని సందర్శించి అక్కడ రైతాంగం, కార్మికుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ ఫ్యాక్టరీ ఆధునీకరణకు ప్రభుత్వం నిధులు కేటాయించా లని, చెరుకు రైతాంగానికి, పని చేస్తున్న కార్మికులకు బకాయిలు చెల్లించాలని సిపిఎం, రైతు, కార్మిక సంఘాలు మార్చి 21న మహా ధర్నాను, భారీ రాస్తారోకోను నిర్వహించాయి. పది రోజుల్లో బకాయిలు చెల్లించడానికి, ఆధునీకరణకు ప్రభుత్వానికి విన్నవించ డానికి ఫ్యాక్టరీ యాజమాన్యం హామీనిచ్చింది..!***

గోవాడ చక్కెర ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఎన్నో అవార్డులను అందుకుంది. ఈసహకార ఫ్యాక్టరీ 25వేల మంది రైతులు, కౌలు రైతుల సభ్యత్వంతో రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, పంచదార వంటి సబ్సిడీలు ఇచ్చేది. అలాంటి షుగర్‌ఫ్యాక్టరీ పాలకుల వైఫల్యం వల్ల నేడు లక్ష టన్నుల క్రషింగుకు పడిపోయింది. వచ్చేఏడాది ఈ మాత్రం పరిస్థితి కూడా వుండదు. అనకాపల్లి బిజెపి ఎం.పీ., సి ఎం. రమేష్ కేంద్ర ప్రభుత్వం నుండి రూ.200 కోట్లు తెస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 10 నెలలైనా సీజన్‌లో ఫ్యాక్టరీ అనేక ఇబ్బందులను ఎదర్కొంటున్నా కనీసం ఒక్కసారి కూడా అటువైపు చూడలేదు. కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కొత్త పరిశ్రమలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి ఉన్న ఒక్క సహకార గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరించి ఉన్న ఉపాధిని కాపాడడం లేదు. కార్మికులకు నెలా నెలా జీతాలు రాక అప్పులు చేసి బతుకుతున్నా రు. రైతులకు గత ఏడాది బకాయిలను నేటికీ చెల్లించలేదు. స్థానిక ఎమ్మెల్యేలు దీన్ని పూర్తి సామర్థ్యంతో నడుపుతానని ఎన్నికల్లో ఇచ్చినహామీ నీటి మూటగానే నిలిచిపోయింది.

పైగా ఇక్కడ చెరకు బదులు డిస్టలరీ యూనిట్‌గా ఈ ఫ్యాక్టరీని మార్చుతానని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. ఒకవైపు చెరకు పరిశ్రమను ఆధునీకరించి ఈ ప్రాంత రైతాంగాన్ని, ప్రజల్ని ఆదుకోకుండావచ్చే ఏడాదికి చెరుకు పంట వేయాలో లేదో, పంట వేసినా ఫ్యాక్టరీ నడుస్తుందో లేదోనని చెరుకు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫ్యాక్టరీని మూసేస్తే ఫ్యాక్టరీ ఆస్తులను, భూములను ఎలా సొంతం చేసుకోవా లనే ఆలోచన తో ఇక్కడ ప్రజాప్రతినిధులకు ఉన్నట్టు ప్రజానీకం భావిస్తున్నారు! మరోవైపు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాలు చెరకు రైతులకు ప్రోత్సాహకాలు, గిట్టుబాటు ధర కల్పించి పంచదార ఉత్పత్తిలోను, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోను మంచి ఫలితాల ను సాధిస్తున్నాయి.

చెరకుకు మద్దతు ధర పొరుగు రాష్ట్రాల్లో రూ.4 వేలు ఇస్తున్నా, ఇక్కడ రూ.3151 ప్రకటించినా ఇది కూడా సకాలంలో అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు చెరకు దిగుబడి తగ్గిపోయి రైతాంగానికి రావాల్సిన ధర రావడం లేదు. ప్రభుత్వాలు కొత్త వంగడాలు ఇవ్వలేదు. మన రాష్ట్రంలోని ప్రభుత్వాలు గత 15 ఏళ్ల నుండి సహకార చక్కెర ఫ్యాక్టరీలను నిర్వీర్యం చేయడం, ఉన్న ఫ్యాక్టరీని,ఇక్కడ రైతాంగాన్ని పట్టించుకోకుండా గాలికొదిలేసింది. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మీద సుమారు 11 మండలాల ప్రజలు ఆధారపడి జీవిస్తు న్నారు. ఈ ఫ్యాక్టరీ మూతబడితే చెరకు రైతులు, కార్మికులు రోడ్డున పడతారు. గోవాడ చక్కెర ఫ్యాక్టరీని కాపాడుకోవడం కోసం రైతులు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా కదిలి మరో పోరాటానికి దిగడం మినహా మరో మార్గం లేదు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215